REGD. NO. 40 A

విడిప్రతి 0-2-0

27-1-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 ఃః మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ఃః సంచిక 1

రెండు శతాబ్దాలు ఏక పాలనక్రిందవున్న తమిళులు గిట్టనిది

# క్రొత్త మిత్రులతో పొత్తు పొసగుతుందా?

## ప్రత్యేకరాష్ట్రానికిచేసినత్యాగాలు, ఇచ్చినబలిదానంవ్యర్థమేనా?

రాష్ట్రాల పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ప్రకటింపబడిన నాలుగు రోజుల తర్వాతకూడా, ఆంధ్ర-తెలంగాణా ప్రశ్న తేలకుండడం నిరాశను, నిస్పృహను, ఆందోళనను కల్గిస్తున్నది.

కాని ఢిల్లీనుండి వచ్చిన వార్తలు మాత్రం విశాలాంధ్ర నిర్మాణం నిర్ణయమై పోయిందని, బళ్లారి భవిష్యత్తు తేలగానే, ప్రకటన వెలువడగలదని, చెప్తున్నవి. లోక్‌సభస్పీకరు, పెద్దమనిషి మావలంకర్ గారుకూడా విశాలాంధ్ర తథ్యమని ప్రకటించడంవల్ల, యిక ఆ విషయంలో సందేహించవలసిన అవసరం లేకుండా పోతున్నది.

★

తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగావుంచి, దానిని ముస్లిం సంస్కృతికి చిహ్నంగా, హైదరాబాద్ నవాబుల పాలనకు స్మృతిగా అభివృద్ధి చేయాలని, హైదరాబాద్ రాష్ట్రంలోని ముస్లింవర్గాలు తీవ్రంగా ప్రయత్నం చేసినవి. దానికి జాతీయవాదిగా లోకంచే గౌరవింపబడుతున్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ తోడ్పడమిచ్చాడు. కాంగ్రెస్ కార్యవర్గాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని లొంగతీసి, తన ఆశయాన్ని నెగ్గించుకొనుటకు విశ్వప్రయత్నం చేశాడు. వారి మునుపటి నిర్ణయాన్ని తల్లక్రిందులు చేయాలని కృషిచేశాడు. కాని అది సాధ్యపడక పోవడం సంతోషించదగిన విషయం. విశాలాంధ్రకు హైదరాబాద్ అనే పేరుపెట్టుటకు అంగీకరించనందువల్లనే, ఆజాద్ తన పట్టుదలను సడలించుకున్నాడని పత్రిక వార్తలు తెల్పుతున్నాయి. ఇదే యదార్థమయితే గర్హించదగిన విషయం.

★

కేవల ఆదర్శముతో పేరు విషయంలోగాని, ప్రత్యేక తెలంగాణా విషయంలోగాని, ఆజాద్ పట్టుదల చూపివుంటే అర్థంవుండేది. అప్పుడు దాని మంచిచెడ్డలనుగూర్చి ఆలోచించదగి వుండేది. మతదృష్టితో జరిగే ఏ ప్రతిపాదనను, ఆమోదించడం సరే జరిగేపనిగాదు సరిగదా, అసలు ఆలోచించడంగూడా తప్పుగావుంటుంది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి వెనుక శక్తి పరిభృతులు ఆందోళనచేస్తున్నప్పుడు ఆ సమస్యస్వరూపం వేరుగావుండినది. అది ఆజాద్ ప్రవేశంతో మిశ్రమరూపం పొందినది. తెలంగాణా కాంగ్రెసు

### ఆంధ్ర భావతరంగాలు

నాయకుల ఆందోళనకు కొంతమంది సానుభూతిపరులైనా వుండినదేమోగాని, పరిపూర్ణం సమర్థించేవారు ఒక్కరూ వుండరు.

విశాలాంధ్రకు హైదరాబాదని నామకరణం చేయడం తెలుగువాడెవ్వడూ అంగీకరించలేడు. అలాంటి ప్రతిపాదనను ప్రతిఘటించి తీరుతాడు. హైదరాబాద్ పేరుతో తెలంగాణా ఆంధ్రతో చేరేబదులు, చేరకుండడమే వుత్తమంగా భావిస్తారు. తెలంగాణా-ఆంధ్ర ఏకమైనప్పుడు ఆ విశాలరాష్ట్రాన్ని విశాలాంధ్ర అనడంకంటే, ఆంధ్ర అనడమే వుచితంగా, హుందాగా వుంటుంది.

★

పులినిచూచి నక్క వాతపెట్టుకున్న చందంగావున్నది — ఆంధ్ర నాయకులు కర్ణాటకతో, మహారాష్ట్రతో చేర్చి ద్విభాషారాష్ట్ర నిర్మాణాన్ని ప్రతిపాదించడం. బెంగాలు-బీహారు ఏకీకరణకు ఆ ముఖ్యమంత్రులంగీకరించారంటే, దానిని కాంగ్రెసు అగ్రనాయకులు హర్షించారంటే, అదిపూర్తిగా సమర్థనీయమని ఎట్లా అనగలం? అయితే రాష్ట్రాల పునర్విభజన సమస్యతో కల్లోలంలో మునిగి తేలుతున్న దేశానికి, వారి ప్రకటన మహోపకారం చేసింది. ఈ ఏకీకరణ ప్రకటనతో, ఆందోళనతో — ఒడలు తెలియని కోపంతో అరాజకంలో నిమగ్నులైయున్న నాయకులకు, ప్రజలకు యీ ప్రకటన కొంత స్థిమితం కలిగించింది. లేక విశృంఖల, జాతీయసమష్టి ప్రయోజనాలు-బాధ్యతలు వారు [illegible]. దాని మంచిని అంతవరకే తీసుకోవడం ప్రస్తుతానికి వుచితంగా వుంటుంది.

భాషారాష్ట్ర సూత్రాన్ని కాంగ్రెస్ ఆమోదించింది. భాషానుసారంగా రాష్ట్రాలు ఏర్పడాలని మహాత్ముడే చెప్పారు. భాషా ప్రయుక్తంగా రాష్ట్రాలు ఏర్పడితేనేగాని, ప్రజల సర్వతోముఖ వికాసం సాధ్యంకాదని మన నాయకులందరు పలుసార్లు వుద్ఘాటించారు. ఆ ఆశయంకొరకు ఆంధ్రులు పోరాడారు. ఒక మహనీయుని బలిదానమిచ్చి భాషా రాష్ట్రాన్ని సాధించుకున్నారు. అలాంటి పరిస్థితులలో, ఎన్నో త్యాగాలతో, ఆత్మబలిదానాలతో, నిరంతర ఆందోళనతో ఏక భాషాప్రాంతంగా ఏర్పడనున్న రాష్ట్రాన్ని వదలిపెట్టి, తిరుగా ద్విభాషా రాష్ట్ర నిర్మాణం కావాలని పలుకుతున్నారు ఎంత విజ్ఞతతో కూడివుంటుందో వారేలోచించాలి. ఇది హృదయపూర్వకంగా జరిగే ప్రతిపాదనాలో, లేక అగ్రనాయకుల అభిమానాన్ని సంపాదించుటకు చేసిన ప్రకటనలో అర్థం కావడంలేదు.

బీహారు-బెంగాలు ఏకీకరణ తర్వాత, యీ ద్విభాషారాష్ట్ర ప్రతిపాదన ఎవరు చేసినా అది "ఎంగిలి" ఆలోచనే అనవలసి యుంటుంది. ఒకరు ముందుకొచ్చి, చేసిన ప్రకటించిన తర్వాత, ఏదో [illegible], ఆ విశాలభావం ముందు ఎక్కడికి పోయింది? రెండు శతాబ్దాలసహజీవనము, సహవాసము. ఏకపాలనలో, తమిళులతో సంబంధమున్న ఆంధ్రులను, పోరాటం సాగించి ప్రత్యేక రాష్ట్రం సాధించుకొన్న ఆంధ్రులను, క్రొత్తగా మరొక భాషవారితో మైత్రి [illegible] ఎంతవిస్తారంగా, హాస్యాస్పదంగా వుంటుందో చూడండి. [అంతవిశాలభావం నాయకులలో అభివృద్ధి అయివుంటే, 200 సంవత్సరాలు స్నేహం చేసిన తమిళులతోనే చేరి, ద్విభాషా రాష్ట్రాన్ని నిర్మించుకోవచ్చు? ఇలాంటి పిచ్చిప్రయత్నాలను ప్రజలు [illegible] పెట్టకుందురని మా మనవి.

★

ఏతావతా [illegible] ప్రజల అభిమానాన్ని [illegible], నాయ

— మిగత 7 పేజీలో

కవిరాజ్ యస్. యస్. సేన్‌గారి

కొన్ని ప్రసిద్ధౌషధములు

1. కస్తూరి కల్పరసాయన:
ఆగిపోయే గుండెను, పడిపోతుండే నాడిని, ఉద్రేకపరచి హృదయమునకు బలమునుచేకూర్చి, భయంకర పరిస్థితులనుండి కాపాడగల శక్తివంతమైన ఔషధము. ఒక సీసా యెప్పుడూ చేతవుంచుకోతగినది.

2. అమృతవల్లి కషాయము:
చర్మవ్యాధులవల్లగాని లేక యితర కారణాలవల్లగాని రక్తము చెడిపోయినా, క్షీణించినా శుభ్రపరచి అభివృద్ధిచేయుటకు గొప్ప టానిక్కు.

3. బృహత్ అమృతవల్లి కషాయము:
విషమువలన నెత్తురు చెడినా, రసమందులవలనగాని లేక ఏ విధమైన కురుపులున్నా దీర్ఘవ్యాధులను నిర్మూలించి రక్తమును శుభ్రముచేయుటలో అన్నిటిని మించినది.

4. ప్రసూతారిష్ట:
గర్భిణులు, బాలింతలు మున్నగు సున్నితమైన ఆరోగ్యమునకలిగిన స్త్రీలకు బలమును చేకూర్చేందుకు దినుసులు మూలికలతో తయారుచేయబడిన టానిక్కు.

5. దశమూలారిష్ట:
నరముల పోటికి ఉత్తమ ఔషధము. నరముల బలహీనత, వ్యసన భావము, నిస్సత్తువ, నిరుత్సాహము, మెదడు అలసటను పోగొట్టును.

6. వాసకారిష్ట:
జలుబుకు, నాపడుజలుబుకు, ఊపిరితిత్తులకు సంబంధించిన సూక్ష్మమైన అన్ని రొమ్ము వ్యాధులకు పేరెత్తినది.

కవిరాజ్ యస్. యస్. సేన్ అండ్ కంపెనీ లిమిటెడ్

18/1 & 19, లోయర్ చిత్పూర్‌రోడ్డు — కలకత్తా-1.

ఆంధ్రకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:- సి. ఆర్. గోపాల్ బ్రదర్సు, ట్రంకురోడ్డు - నెల్లూరు

శరత్ తత్వం

## శతశతాబ్దాలనుండీ భేద దృష్టితో చూస్తున్న మానవులలో ఒక నూతన దృక్పథాన్ని తెచ్చిన

# మానవతావాది శరత్

"ఆచారమనే మట్టికేవతను బ్రద్దలుకొట్టి నూతన సత్యములను, నూతన ధర్మములను స్వీకరించిననేగాని, ఏజాతియు అభివృద్ధి పొందలేదు."
—ఇబ్సెన్

శరత్ బాబును కొందరు వాస్తవికవాదని, మరికొందరు ఆదర్శవాదని, భిన్నభిన్నరీతుల పరస్పర విరుద్ధంగా వారివారి చిత్తసంస్కారాన్ని అనుసరించి, పలువురు పలువిధములుగా తమఅభిప్రాయాలు వెలిబుచ్చారు. ద్రష్టనుబట్టే దృశ్యముంటుంది (As he is so he sees). వాస్తవమునకు ఆయనను గురించి సాంగోపాంగముగా ఆలోచించినవారరుదు.

ఆయనకు ప్రకృతియందు ఎంత అనురాగమో, పతితప్రాకృత జనులయందంత అభిమానం. పరంపరాగత సాంఘిక దృక్పథమును ఆయన పాటించలేదు. ఒక నవ్యదృక్పథంతో ఆయన దర్శించి, జీవితపు నూతనవిలువలు ఏర్పరచెను.

ఆయన ఒక నవ్యజగత్తుకు సంబంధించిన దేవమూర్తి. కృత్రిమ ధర్మములను కాలద్రోసి మానవధర్మమును మహిని నెలకొల్పిన మానవతా ప్రథముఋషి.

బహుకాలమునుండి మనము మానవులను మానవులుగా చూచుట మరచాము. అపౌరుషేయ గ్రంథాలను ఆరాధించాము. దేవతలను పూజించాము. దానవులను తిట్టిపోశాము.

వసిష్ట భరద్వాజాది గోత్రికులుగా

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

భావించుకొన్నాం. బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రులుగా విభజించుకొన్నాం. స్త్రీ పురుషులుగా ఎంచుకొన్నాం. హిందూ మహమ్మదీయ క్రైస్తవులుగా విభజించుకొన్నాం.

ఈమాదిరిగా మానవులను లింగ కుల గోత్ర మతాదులద్వారా చూచి, హెచ్చుతగ్గులను ఏర్పాటుచేసుకొని, మానవత్వాన్నే మటుమాయం చేశాము.

శత శతాబ్దాలనుండి, భేద దృష్టితో చూస్తున్న మానవులలో ఒక నూతన దృక్పథాన్ని తెచ్చిన మానవతావాది శరత్ బాబు.

- అంతర్దృష్టితో మానవచరిత్రను రచించిన మహానుభావుడు శ్రీ శరత్చంద్రుడు. వంగేయ అంతర్లోకపు ఋషి.
- ఛందోబద్ధమైన కవిత్వంచెప్పకపోయినా ఆయన గొప్పకవి. మానవ నిగూఢ గోపనవేదనను వెల్లడించిన మహాకవి.
- సంఘశోషిత జీవితగాథలను కన్నీరుమున్నీరగునట్లు వర్ణించిన వర్ణచిత్రకారుడు.
- అవమానితుల వేదనలను, హాహాకారాలను, అశ్రువులను, పాషాణాలు సహితము ద్రవీభూతమగునట్లు చిత్రించిన కరుణాకాతర కథకుడు
- ఆర్తుల ఆక్రందనానికి అక్షరరూపమిచ్చిన అమరకళాకారుడు.
- మూకవ్యథావేదనను మధురసాహిత్యంగా సృష్టించిన మధురమూర్తి
- అసంబద్ధ విధినిషేధాలతో బాధపడుతున్న మానవజీవితాన్ని అపూర్వ సానుభూతితో హృదయ సన్నిహితమొనర్చిన దయాసాగరుడు
- జీవిత హాలాహలమునుండి అమృతపు సోనలు కురిపించిన అపర భవభూతి.

ఆత్మవిస్మృతి మానవజాతిలో మానవత్వం బోధించిన మహనీయుడాయన. ఆయన గొప్ప విప్లవకారి. ప్రపంచమందలి యువజనలోకం మనీషవర్గం ఈ విప్లవాన్ని అంగీకరిస్తున్నది.

మానవుడు మానవునికి చేస్తున్న అపచారాన్ని అరికట్టుటకు, కంపితహృదయంతో, కరుణాసాగరుడై, శరత్ స్వీయరచనలన్నిటా ఈ మంత్రాన్నే పఠించాడు.

### మానవతాదృక్పథం

ఉన్నతాదర్శములకై కృషిచేసే శరత్ బాబుకు సంఘదృక్పథములో దుశ్చరిత్రులుగా ఉన్నవారియెడ అపార అనురాగం. ఆయనకు పూర్వం అట్టివారికవరికి సాహిత్యమందు స్థానములేదు. వారు పరంపరాగత సాంప్రదాయకులకూ, విలాసప్రియులకూ, స్థానమిచ్చారు. ఆదర్శ వాస్తవిక వాదములు రెండూ లేవు. ఉన్నది ధనస్వామ్యవాదమే. నూతన మనోవైజ్ఞానిక దృష్టితో, శరత్ వ్యక్తుల ప్రవర్తనకు సజీవ వ్యక్తిత్వాన్ని కలుగజేశాడు. ఆరూఢ ఆదర్శ వాస్తవికవాదాలను త్రోసిపుచ్చి ఆయన మానవవాదాన్ని నెలకొల్పాడు.

హృదయనేత్రాన్ని తెరిచిన ద్విపాదపశువే మానవుడు. (బాహ్యనేత్రాలను చతుష్పాద జంతువులుకూడా తెలుసుకొనే తిరుగుతవి.) మానవులను పరస్పరం బంధించేది ప్రేమ. శారీరక పాశవిక స్వార్థాలంటే, అది వాసన అగును. వాసనలో ఆత్మవిప్ప ఉన్నది. గనుక ప్రవర్తన శారీరకమైనది కాదు. మానసికమైనది. శారీరక సంబంధం ఆరోగ్యసంబంధమైనది. మానసిక సంబంధం నీతిశాస్త్ర బద్ధము (మనోవిజ్ఞానము). శారీరకంగా స్వస్థుడైనవ్యక్తి మానసికంగా వికృతుడు కావచ్చును. దీనికి భిన్నంగా అస్వస్థ శరీరములో మానసిక స్వాస్థ్యము-మానవత వుండవచ్చును. స్థితివిశేషములలో శారీరక వికృతులు వివశములగును. కాని వివశముకైనప్పటికి మనస్సు అక్షుణ్ణంగా ఉండును. వివశత్వము లేకుండాలోలత్వముంటే మానవుడు శారీరక మానసిక వికృతులకు పాల్పడును.

### గుణావ గుణములు

దేనిని సంఘం చెడుఅంటుందో, అది సాంఘిక పరిస్థితులవల్లనే కలిగింది. ఆకలిగొన్నవాడు తినరానిదిండిని తినునట్లు, సంఘవివశుడు నిరోపాయుడై శారీరక అనాచారములను చేయుటకు సిద్ధపడును. అతడు దుష్టుడు. శరీరము వికృతమైనా అట్టివానిమనస్సు వికారరహితంగానే ఉంటుంది. పంకములో పంకజమువలె శారీరక బలహీనతలలోకూడా

—తరువ 11 పేజీలో




## సౌభాగ్యాన్ని ఇచ్చే నమూనా

మనవారి సౌభాగ్యాన్ని అతి సున్నితంగా, అలౌకిక సౌందర్యాకరంగా, సకలజన మనోహరంగా రూపొందించడం మనలో ప్రతిఒక్కరిమీద ఆధారపడి వుంది.

దేశపు ఆర్థికాభివృద్ధి ఏర్పాటుకు ప్రత్యేక వ్యక్తులకేగాక సాముదాయక సంఘములకు వారివారి ప్రత్యేక శక్తులు గలవు. అతి సున్నితపు వస్త్రాల నేతలో ఎంతమాత్రము తీసిపోని భారతీయ చేనేత సంఘమువారి కళాకుశలత, వస్త్రధారణలో ఇంటి అలంకరణలో వైశిష్ట్యాన్ని కోరేవారికి సంతోషాన్ని చేకూరుస్తోంది.

# చేనేత వస్త్రాలు కొనండి

ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు,
98. మౌంట్‌రోడ్, మద్రాసు 18, సాహిబాగ్ హౌస్, బల్లార్డ్ ఎస్టేటు, బొంబాయి ★ 7/192, స్వరూప్ నగర్, కాన్పూర్.

DA 55/161 TO

## ఈవారంలో
# మన దేశం

★ భాషారాష్ట్రోద్యమంవల్ల చెలరేగిన దౌర్జన్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా అణచివేయడం అవసరం.

★ కాంగ్రెసు మంత్రుల, శాసనసభ్యుల రాజీనామాలు కాంగ్రెసు క్రమశిక్షణకు, ఆశయాలకు భంగకరం.

★ పంజాబు విషయంలో కాంగ్రెసు అకాలీనాయకులు సామరస్యంగా వ్యవహరించడం ప్రశంసనీయం.

★ ద్విభాషారాష్ట్ర సూచన జాతీయైక్యత దృష్ట్యా సముచితమైనట్టిది. ప్రశాంత పరిశీలన అవసరం.

★ జాతీయ అభివృద్ధి సమితి నిర్ణయాలు అతివాద దృక్పథంతో కూడినవి, సోషలిస్టు లక్ష్యానుగుణ్యమైనవి.

### దురదృష్టకర సంఘటనలు

కొలది రోజులుగా బొంబయి ఒరిస్సాలలో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమైనవనక తప్పదు. భాషాప్రయుక్త రాష్ట్రోద్యమం పేరుతో గూండాలు రౌడీలు స్వైరవిహారం చేయడం, ప్రభుత్వ,వ్యక్తుల ఆస్తులనుదోయడం, నిప్పంటించడం, రైళ్ళనుఆపి రాకపోకలను బంద్ చేయడం, మంత్రుల యిండ్లపై రాళ్ళ వర్షం కురిపించడం, దానిపై శాంతిభద్రతలను కాపాడేనిమిత్తం పోలీసుకాల్పులు జరపడం, 65 మంది ప్రాణాలు కోల్పోవడం, బొంబయి నగరంలో కర్ఫ్యూవిధించి సైన్యాలు జోక్యం కల్పించుకోవలసిరావడం శోచనీయమైన విషయం. ఈ సంఘటనలు, దేశవిభజనానంతరం తత్పూర్వంనాటి పంజాబు, బెంగాలుదురంతాలను మరపిస్తున్నట్లున్నది. బొంబయి నగరంనుండి గుజరాతీలు సౌరాష్ట్ర కచ్ గుజరాత్ ప్రాంతాలకు రైళ్లు క్రిక్కిరిసేటంతగా వలస వెళ్ళంటూన్నే అక్కడ ప్రజాజీవితం దుర్భరంగా వున్నదని స్పష్టంకావడంలేదా! రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యలపై కేంద్రప్రభుత్వంచేసిన నిర్ణయాల పట్ల మహారాష్ట్రులు, ఒరియాలు జరుపుతున్న దౌర్జన్యకాండజూస్తే, వారు భారతీయుల నేతృత్వం విడనాడి తాము స్వతంత్ర, ప్రత్యేకజాతులుగా భావిస్తున్నట్లు ద్యోతకమౌతున్నది. ఇది గొప్ప ప్రమాదకరమైన ధోరణి. జాతీయైక్యతకు భంగకరమైన విషయం. ఇది భారత రాజ్యాంగానికి విరుద్ధమైనదికూడా. ఇండియాకు తలవంపులు తెచ్చే విషయం. నేడు దేశంలో భాషారాష్ట్రాల ఉద్యమం పేరుతో చెలరేగిన దౌర్జన్యాన్ని రౌడీజంను ప్రభుత్వం తీవ్రంగా అణచివేయడం అవసరం. జరిగిన నిర్ణయాలు హింసాత్మక చర్యలద్వారా మారవని, మహారాష్ట్ర ఉత్కళ నాయకులు గుర్తించడం విజ్ఞతకాగలదు. దౌర్జన్యచర్యల ద్వారా ప్రభుత్వాన్ని లొంగదీయుటకు ప్రయత్నించడం క్షమార్హంకాజాలదు. ఈ సందర్భంలో కాంగ్రెస్ కార్యవర్గంచేసిన హెచ్చరిక సముచితంగావుంది. మహారాష్ట్ర, ఉత్కళ నాయకులకు ఆ హెచ్చరిక వివేకోదయం కలిగించగలిగితే అంతకన్నా సంతోషవిషయం వేరుండబోదు.

◆ ◆ ◆

### మంత్రుల, శాసనసభ్యుల రాజీనామాలు

రాష్ట్రాల పునర్నిర్మాణానికి సంబంధించి కేంద్రప్రభుత్వం చేసిన నిర్ణయాలపట్ల అసమ్మతి సూచకంగా బీహారు, ఒరిస్సా, బొంబాయి రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రులు, శాసనసభ్యులు రాజీనామాలు పెట్టడం అత్యంత విచారకరమైన విషయం. ఈ రాజీనామాలు ఆక్షేపణీయ మనుటలో ఎట్టిసందేహం లేదు. ఇందువల్ల ప్రజలు మరింత ఉద్రిక్తులు కావడం, అవాంఛనీయ పరిస్థితులు తల ఎత్తడం అనివార్యం. బెదిరింపులద్వారా ప్రభుత్వాన్ని లొంగదీయాలనుకోవడం, ప్రమాదకర ధోరణి. కాంగ్రెసువాదులు తమ శాసనసభ్యత్వాలకు మంత్రిపదవులకు రాజీనామా పెట్టకూడదని, బెదిరింపులు దౌర్జన్యాలద్వారా తన నిర్ణయాలను మార్చుకొనబోదని కాంగ్రెస్ నాయకులు స్పష్టంచేయడం సమంజసంగా వుంది. దేశంలోని నేటి ఉద్రిక్త వాతావరణానికి ప్రాంతీయ కాంగ్రెసునాయకులే బాధ్యులు. నేటి పరిస్థితి కాంగ్రెసుసంస్థకు కళంకం, దేశక్షేమానికి ప్రమాదం. కాంగ్రెసు నియమావళికి విరుద్ధమైన యీ రాజీనామాల తంతును కాంగ్రెసు కార్యవర్గం నిరసించడం ఎంతో సమంజసంగా వుంది. సరైన లక్ష్యంతోపాటు, దాని సముపార్జించే పద్ధతికూడా సరైనదిగా వుండాలన్నది మొదటినుంచి కాంగ్రెసు విధానం. అవ్విధంగా కాంగ్రెసు మంత్రుల, శాసనసభ్యుల రాజీనామాలు క్షంతవ్యంకాదు. నేటి పరిస్థితులలో కాంగ్రెసులో క్రమశిక్షణను కాపాడవలసిన ఆవశ్యకత అంతింతకాదు. సముపార్జించిన జాతీయ స్వాతంత్ర్యాన్ని నేటి ప్రమాదకర, విచ్ఛిన్నధోరణులు, సంకుచితులు చేస్తున్న రాష్ట్రీయ తత్వములనుండి కాపాడుకోవడం కాంగ్రెసువాదుల తక్షణ కర్తవ్యం. ఈ సమయంలో కాంగ్రెసును బలహీనపరచడం మొత్తం జాతినే బలహీనపరచినట్లు. ప్రజాభిమానాన్ని కోల్పోవలసివా లెక్కచెయ్యక, కాంగ్రెసు ప్రతిష్టను, ఐక్యతను ఆశయాలను కాపాడవలసిన బాధ్యత, కర్తవ్యం ప్రతి కాంగ్రెసువాదిపై గలదు.

◆ ◆ ◆

### పంజాబురాష్ట్ర భవిష్యత్తు

అకాలీ నాయకులతో కాంగ్రెస్ హైకమాండు జరిపిన సమాలోచనలబట్టి, పంజాబు భవిష్యత్తును గురించి రాజీమార్గంగా అందరికీ

—కొరవ 9 పేజీలో

## దేశాభ్యుదయం

మన దేశాభ్యుదయాన్ని తెలియజేసే యీ క్రిందివిషయాలను తెలుసుకోండి.

● ఇండియాలో ఏటా 8 లక్షల మంది విద్యార్థులు మెట్రిక్ ఫైనల్ పరీక్షకు కూర్చుంటున్నారు. అందులో సగంమంది కాలేజీలకు పోతున్నారు.

● ఇతర దేశాలతో మన దేశాన్ని కలిపే 40 రేడియో కమ్యూనికేషన్లలో, 34 స్వాతంత్ర్యానంతరం ప్రారంభించబడినవి. ఈ సౌకర్యాలు వైర్లెస్ టెలిగ్రాఫ్, రేడియో టెలిఫోన్, రేడియో ఫోటో సర్వీస్ రూపంలో వుంటాయి.

● ఇండియాలో ప్రస్తుతం ప్రయాణీకుల ఉపయోగంలోకి బస్సులు 40 వేలు, లారీలు 90 వేలు వున్నాయి.

● మనదేశ సముద్రతీర ప్రాంతంలో, విదేశాలతో వర్తకాల ఉపయోగపడు ఓడలను కొనుటకు, ప్రభుత్వం షిప్పింగ్ కంపెనీలకు 20 కోట్ల రూపాయలు ఋణమిచ్చింది.

● 1955 పూర్వార్ధంలో యిండియాలోని విమానాలలో 2,98,173 మంది ప్రయాణాలు చేశారు. అంతకుముందు సంవత్సరం అదే కాలంలో 2,87,044 మంది ప్రయాణీకులను మోశాయి.

—కొరవ 9 పేజీలో



భారత దేశాభివృద్ధికి భావి సంక్షేమము కొరకు

నిల్వచేయండి

వీటిపై పెట్టుబడి పెట్టండి
12 సంవత్సరముల
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు
10 సంవత్సరముల
ట్రెజరీ సేవింగ్స్ డిపాజిట్ సర్టిఫికెట్లు
10 సంవత్సరముల
నేషనల్ ప్లాన్ సర్టిఫికెట్లు
15 సంవత్సరముల
అన్యుయిటీ సర్టిఫికెట్లు
పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లు

భారతీయ ప్రభుత్వ
స్వల్ప ఆదాయాల విధానము

(ఇతర వివరములకు మరియు ఈ పెట్టుబడులకు సంబంధించిన ఇతర నిబంధనలకు, నేషనల్ సేవింగ్స్ కమిషనర్, సిమ్లా, లేక మీ రాష్ట్రములోని రీజినల్ నేషనల్ సేవింగ్స్ ఆఫీసరుకు దయచేసి వ్రాయండి.)

### కావలి డి॥ ము॥ కోర్టులో.

S. C. 582 of 53 E. P. 449 of 55.

గా గా వెంకటాద్రివ ... —వాది.
పూల వెంకమ్మ వగైరా —ప్రతివాది.

పదరు నెంబరులో ప్రతివాది తా॥ యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పై కోర్టు వారి యెదుట బహిరంగముగా 23-2-1956 తేదిన యేలము వేయబడును.

షెడ్యూలు:- కావలి తా॥ కావలి గ్రామం నె 10 వ వార్డులో డోర్ నె 229 వ నెం గల ప్రతివాది తా॥ యిల్లు—కాళీస్థలంవ హద్దులు:- [తూ] రోడ్డు - 1-వ ప్రతివాది యింటిగోడ కొంతవరకు [ద] గద్దెం వెంకట్రామయ్య తా॥ కాళీస్థలం కొంతవరకు. కొంతవరకు జాయింటు గోంతరాతిగోడయున్నూ [ప] స్వంత గోంతరాతితో కట్టిన ప్రహారిగోడలున్నూ కొంతవరకు, కాలువ కొంతవరకు [ఉ] పక్కీరయ్య తా॥ కాళీస్థలం జాయింటులోగా రాతిగోడయున్నూ యీ హద్దులలో వుండే 3 అంకణముల బారు గల కళ్ళికోట పెంకుతో వేసిన పంచ సుమారు 2 అంకణములున్నూ 2 దూలాలు పట్టుమిద్దె 3 అంకణములు మిద్దెయున్నూ, పడమరతట్టు 3 అంకణముల పెంకుటిల్లు. 3 అంకణముల పూరి వసారా 1 టిన్ని. యింట్లఆదుగుస్థలం పైకప్పు సామానులు తలుపులు ద్వారబంధములు కిటికీలు యీనవస్తున్నా కాళీస్థలము 35 అంకణములు. సర్కారుపాట రూ. 500/- లు.

—వి. వి. శేషగిరిరావు - వాదిఅడ్వకేటు.

---

### కావలి డి॥ ము॥ కోర్టులో

O. S. 112 of 55. E. P. 259 of 55.

అబ్దుల్ కరీముంఖాన్ —వాది.
షేక్ మవులాలి —ప్రతివాది.

యీ నెంబరున వాది ఇందుక్రింద వివరించబడిన ప్రతివాది తా॥ స్థిరాస్థిని యీకోర్టువారి వలన 2-2-56 తేదిన యేలము వేయుదురు.

షెడ్యూలు:- కావలి తా॥ బిట్రగుంట యిబ్రహీంపేటలో ప్రతివాదికి హక్కుఅనుభవంగల డోర్ నె 1/95-A వ గల మిద్దెయిల్లు కాళీస్థలముకు హద్దులు:- [తూ] కొర్ల లక్ష్మి నర్సారెడ్డియింటిస్థలం [ద] వీధి [ప] అమీర్ బీబీ యింటి స్థలము [ఉ] షేకు కాదరుసాహెబు యింటి స్థలము. యీ హద్దులలోని మిద్దె 5 అంకణములున్నూ, యింటి ఆదుగు స్థలము, పైకప్పుసామానులు, తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, అరమరలు, దంతెలు, కాళీస్థలం 10 అంకణములు. 31-8-49 తేదిన శిద్దారెడ్డి బాబురెడ్డి పేర ప్రతివాది రు. 600/-లకు వ్రాసియిచ్చిన ఆయక పత్రము అసలు ఫాయిదాలుకు లోబడి సర్కారు పాట రూ. 1500-0-0 లు.

—యం. రామస్వామయ్యరు,
వాది అడ్వొకేటు.

---

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

Suit No. 6696 of 52 Madras.
E. P. No. 52 of 1955.

వాదిలి కొండపనాయుడు —వాది.
తోడేటి పెదరాగయ్య —ప్రతివాది.

ప్రతివాది తా॥ నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా కొలిమెళ్ల గ్రామంలో నె 259 వ పట్టా సర్వే నెం. 38 వ కోరుమా గాణి యె 1-75 ట్లు శిస్తు రు 20-5-0 లులో సమిష్టిన యె 0-58½ ట్లు. గవర్నమెంటు పాట రూ. 500/- లు. డిటో గ్రామం నె 88 వ పట్టా పెట్ట సర్వే నె 420 వ యె 6-32 ట్లు శిస్తు రు 7-14-0 లు చేలలములో యె 1-58 సెంట్లు రు. 50/- లు గల స్థిరాస్థిని 6-2-56 తేదిన సా॥ 5 గంటలకు నెల్లూరు జిల్లాకోర్టు వద్ద యేలము వేయబడును.

—సుంది విశ్వనాథం - వాదివకీలు.

---

జమీన్ రైతు

27—1—56 తేది శుక్రవారం
శ్రీ మన్మథ పుష్య శుద్ధ పౌర్ణమి

## జీవితబీమాపై ప్రభుత్వ యాజమాన్యం

**బీమావ్యాపారాన్ని జాతీయంచేయడానికి ప్రభుత్వం నిశ్చయించడం ముదావహమైన విషయం. ఈ నిర్ణయం, ప్లానింగ్ కమిషన్ ఆదేశానుసారం జరిగినది.**

ముందు బీమాకంపెనీలను ప్రభుత్వం కస్టోడియన్లను నియమించి వారిపరంచేసి, వాటి నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం స్వీకరించింది. క్రమంగా వాటాదారులకు వారిపెట్టుబడిమొత్తాన్నియిచ్చివేయుటకు, కంపెనీల యజమానులకు న్యాయమైన పరిహారం చెల్లించుటకు ప్రభుత్వంనిశ్చయించిందికూడా. కావున వాటాదారులు ఎట్టి ఆందోళన చెందనక్కరలేదు.

పాలసీదారులు చెల్లించేడబ్బును కొన్ని బీమా కంపెనీలు దుర్వినియోగం చేయడంవలన ప్రభుత్వం బీమావ్యాపారాన్ని జాతీయం చేయాలనే అభిప్రాయానికివచ్చింది. ఇటీవల భారత్ ఇన్సూరెన్సు సెక్యూరిటీలను సేత్ డాల్మియా దుర్వినియోగంచేయడం, దానిపై డాల్మియాను అరెస్టుచేయడం జరిగినవిషయం లోకవిదితమేగదా! దానికితోడు బీమా కంపెనీలను, బ్యాంకులను జాతీయం చేయాలనే ప్రజాందోళనకూడా ప్రభుత్వచర్యకు ప్రధానకారణం. కేంద్రప్రభుత్వ నిర్ణయం ఈ ఆందోళన అనుసరించి జరిగినదే. ప్రజలనుంచి బీమాకంపెనీలు సేకరిస్తున్నధనం సద్వినియోగం చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి కలదుగనుక బీమావ్యాపారాన్ని జాతీయంచేయాలనే ప్రభుత్వనిర్ణయం నిరాక్షేపణీయమనుటలో ఎట్టి సందేహం వుండనక్కరలేదు. బీమావ్యాపారాన్ని జాతీయంచేయడంవల్ల ప్రభుత్వానికి ఏటా పన్నెండుకోట్ల రూపాయల ఆదాయం చేకూరవచ్చు. పాలసీదారులనుండి ఏటా యాభైఅయిదుకోట్ల రూపాయలు వసూలు కాగలదని ప్రభుత్వఅంచనా. ఈ ధనాన్ని జాతీయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చు.

బీమా వ్యాపారంపై ప్రభుత్వం పూర్తిఅధికారం చెలాయిస్తున్నందువల్ల బీమా కంపెనీల నిధులు దుర్వినియోగం కాకపోవచ్చునని, బీమా వ్యాపారం విఫలం కావడానికి అవకాశం లేదని ఆర్థికమంత్రి దేశ్ ముఖ్ చేస్తున్న వాదం కొందరకు విశ్వాసం కలిగించడంలేదు. అందుకు కారణం ఇటీవల ప్రభుత్వ వ్యవహారాలలో కానవస్తున్న దుర్వినియోగమేనని వారి భావమైవుండును.

కాని ప్రభుత్వం బీమా వ్యాపారాన్ని సమర్థతతో నిర్వహించగలిగినప్పుడు, ప్రభుత్వ నిర్వహణ క్రిందగల బీమావిధానమే ప్రజలకులాభదాయకం. ప్రజలనుండి బీమాకంపెనీలు సేకరిస్తున్న ధనం దుర్వినియోగం అవ్వకుండా చూడవలసిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వంపై గలదు, అందుకు పకడ్బందీగా ఏర్పాట్లు యిప్పటినుండే ప్రారంభించడం ఆవశ్యకం.

ప్రీమియమ్ మొత్తాన్ని కొంత తగ్గించి ఎక్కువమంది క్రొత్త ఆదాయాలుగల మధ్య తరగతి ప్రజలు బీమా సదుపాయాలను వినియోగించుకొనేందుకు అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తే, ముందుముందు పంచవర్ష ప్రణాళికలద్వారా జాతీయాదాయం ఇనుమడించి తద్వారా సామాన్య ప్రజలజీవిత ప్రమాణం పెరగగల అవకాశాలున్నవిగనుక బీమావ్యాపారం ఇంకా ఎక్కువగా లాభదాయకంగా వుండవచ్చును.

బీమా వ్యాపారాన్ని ప్రజాయత్తంచేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్యయని, ప్రతిపక్షాలనుదాచి భయపడే, విమర్శలకు వెరచి, జాతీయంచేశారనీ, పాలసీదారులు వాటాదారుల ప్రయోజనాలు దెబ్బతింటాయని బీమా కంపెనీల యజమానులు చేస్తున్న వాదన సహేతుకం కాదు. ప్రజాహితచర్య కావున బీమా వ్యాపారం జాతీయంచేయడం నిరాక్షేపణీయమైనదే. ఇది, ప్రభుత్వం పెట్టుకొన్న లక్ష్యంవైపు పురోగమించుటలో మొదటిమెట్టు అనవచ్చును.

కావున, బీమా కంపెనీల యజమానులు, పాలసీదారులు, వాటాదారులు — అందరూ బీమా సంస్థల నిర్వహణలో ప్రభుత్వానికి సంపూర్ణ సహకారమివ్వడం ఎంతైనా అవసరం. ప్రభుత్వ యాజమాన్యాన బీమా వ్యాపారం విజయవంతం కాగలదని ఆశిస్తున్నాము.

---

## ప్రపంచ సుడిగుండం

### ఉత్తరాఫ్రికాలో కల్లోలం

తిరుగా అల్జీరియా, ట్యునీషియాలలో కల్లోలం రేగడం, అందువల్ల రెండువందల మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరమైన సంఘటన. ఏదివిఏట్టి గత ఏడాది జూన్ మాసంలో ట్యునీషియాకు ఫ్రెంచి అధికారులు ప్రసాదించిన పరిమిత స్వపరిపాలనాధికారం, ఉత్తరాఫ్రికన్లను సంతృప్తి పరచడంలేదని యిప్పటి అల్జీరియా అల్లరులు ద్యోతకం చేస్తున్నవి. మితవాద రాజకీయ పక్షాలు ప్రజావిశ్వాసం పొంది యుండలేకపోవడానికి నేటి తీవ్రవాదుల అల్లరులే తార్కాణం. తమకు పూర్తి స్వాతంత్ర్యం యివ్వనిదే, అల్జీరియా తిరుగుబాటుతో కలసి మొత్తం ఉత్తరాఫ్రికాను విముక్తం చేస్తామని ట్యునీసియా నియోదస్తూర్ పార్టీ కార్యదర్శి చేసిన ప్రకటన ఫ్రెంచి పాలకులకు హెచ్చరికగావాలె. మొరాకోలోకూడా పరిస్థితులు కల్లోలంగానే వున్నాయి. ఉత్తరాఫ్రికావలసలలో జాతీయ శక్తులతో ఏదోవిధంగా ఫ్రెంచి పాలకులు రాజీపడడం అత్యంతావశ్యకం. ఇక ఫ్రాన్సులో రాజకీయ పరిస్థితులు చూద్దామా అంటే సెంటర్ పార్టీలపట్ల ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని మొన్నటి ఫ్రెంచి ఎన్నికలు విశదం చేసినవి. ఉత్తరాఫ్రికా కల్లోలాన్ని ఫ్రెంచి పాలకులు పరిష్కారం చేసికోలేకపోతే, ఉత్తరాఫ్రికా పరిస్థితి తీవ్రమై, దాని ప్రభావం ఒక్క ఫ్రాన్సుకే పరిమితం గాక, ప్రపంచానికంతకు ప్రాకగలదు.

* * *

### మలయాకు స్వాతంత్ర్యం

మలయన్ ఫెడరేషన్ ప్రధాని టెంకు అబ్దుల్ రహిమాన్, బ్రిటిష్ మంత్రులతో జరిపిన సమాలోచనలు ప్రతిఫలించి, వచ్చే ఆగస్టు 31 తేదినాటికి మలయాకు స్వాతంత్ర్య ప్రదానం జరగగలదని వస్తున్నవార్తలు సంతోషమును కలిగిస్తున్నవి. అంటే మలయా బ్రిటిష్ కామన్ వెల్తులో సభ్యదేశంగా వుండగలదు. మలయా అనేకజాతుల సమ్మేళనంగా వుండి, వారిలో అనైక్యతవల్ల ఇన్నాళ్లుగా స్వపరిపాలనాధికారం పొందలేకపోయింది. అంతేకాదు విశేషాధికారాలుగల కొన్నిందు గురుహస్తాలు మలయాస్వాతంత్ర్యానికి ప్రతిబంధకంగావుండెను. కాని మలయన్ — చైనీస్. ఇండియన్ మైత్రీసంఘం గత ఏడాది సాధించిన ఎన్నికల విజయానంతరం మలయా రాజకీయ పరిస్థితిమారింది. మలయా స్వాతంత్ర్య సమస్య ముందుకువచ్చింది. అక్కడి బ్రిటిష్ అధికారుల, రబ్బరుతోటల యజమానుల వ్యతిరేకతవున్నా, సుల్తానులను రాజ్యాంగబద్ధ ప్రభువులుగా నుంచ్తామని చెప్పినందువల్ల, వారు మలయా స్వాతంత్ర్యానికి అనుకూలురైరి. అందువల్ల బ్రిటిష్ ప్రభుత్వంకూడ తనపాత పలుకుబడిని మార్చుకోవలసివచ్చింది. మలయన్ ప్రధాని — బ్రిటిష్ మంత్రుల సమాలోచనలు సఫలంకావడం ముదావహమైన విషయం. మలయాకు స్వాతంత్ర్యప్రదానం, బ్రిటిష రాజనీతికి మరొక ఘనవిజయం.

---

## పల్లెటూళ్లు

(5 వ పేజి తరువాయి)

రాష్ట్రంలో చేర్చాలని, బళ్లారిని ఆంధ్రలో కలపాలనికూడా తీర్మానించబడింది.

* * *

చిలకా కోటేష్ గారి అధ్యక్షతన జరిగిన కనిగిరి ప్రజాసోషలిస్టు కార్యవర్గం బళ్లారితో సహా విశాలాంధ్రను ఆలస్యంలేకుండా నిర్మించమని కోరుతూ 20తేది తీర్మానించింది.

* * *

కోవూరు పట్టణ ప్రజల తరఫున వెంటనే విశాలాంధ్రను ఏర్పరచాలని కాంగ్రెస్ అగ్రనాయకులకుతంతులనిచ్చినట్లు యస్. పోలయ్యగారు తెల్పుతున్నారు.

* * *

### కప్పలదొరువురోడ్డు

కప్పలదొర్వు నుండి పంటపాలెంవరకు రోడ్డువేయుటకు పదకొండు వేల రూపాయలు వసూలు చేయబడి ఆరుమాసాలుదాటినా, యీనాటికి రోడ్డుప్రయత్నంలేదని, వసూలు చేసిన పెద్దలెవరు? వడ్డీలేకుండా యింత పెద్ద మొత్తం మధ్యవర్తులవద్ద ఎందుకుండాలి? ఒక్క గవర్నమెంటుకు విరాళమివ్వలేదని పాంఫ్లెట్ అంటిపెట్టింది యదార్థమేనా? అని ఒకరు ప్రశ్నిస్తున్నారు.

దీనికి సంబంధించి బాధ్యతగల పెద్దలు సమాధానం చెప్పడం బాగుంటుంది.

* * *

### కప్పరాళ్లతిప్ప సభ

నీతి బోధనాలయ ప్రథమ వార్షికోత్సవం 6 తేది గ్రామసభ్యుడు శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. యం. రామచంద్రారెడ్డిగారు నైతిక విలువలనుగూర్చి మాట్లాడిరి. అధ్యక్షులు యీ గ్రామంలోని మరాఠాలన్ని మాన్పుటలో యువజనసంఘం చేస్తున్నకృషిని, నీతిబోధకులు రామలింగస్వామిని ప్రశంసించారు. ఇచ్చట ఏదైనా పరిశ్రమ స్థాపించి, నిరుద్యోగాన్ని అరికట్టకుంటే, యీ సంఘకృషి ఫలించదని తెలిపిరి. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ ఆదినారాయణరెడ్డిగారు బహుమతులు పంచిరి. బుర్రకథ రక్తవంతంగా చెప్పిన సుమతి సులోచనాదేవిని ఆదినారాయణరెడ్డి, రామచంద్రారెడ్డిగారలు నిజ పాత్రలలో సత్కరించిరి.

—కే. సుబ్బయ్య

# గ్రంథసమీక్ష ★ ★ ★

# జాతీయస్వాతంత్ర్యసమరధృవతార సుభాస్‌చంద్రబోస్

భారత యువజనుల ఆదర్శమూర్తి, స్వాతంత్ర్యయోధుడు, దేశభక్తుడు నేతాజీ సుభాస్ చంద్ర బోస్ జన్మదినోత్సవం 23 తేది దేశమంతటా వైభవంగా జరుపబడింది. ఈ సందర్భంలో ఆ అమరజీవిని సంస్మరిస్తూ, తెలుగులో వ్రాయబడ్డవారి జీవిత చరిత్ర గ్రంథ సమీక్షను యిస్తున్నాము.

—సం. జ. రై.

## విప్లవాధ్యక్షుడు

రచయిత : ఎన్. విజయరాజకుమార్

228 పేజీలు : వెల రూ 3-0-0 లు.

ప్రాప్తిస్థానం : లక్ష్మీకిసాన్ హోం
కాలేజీరోడ్ – గుంటూరు.

నాశీపార్వ్డబ్లాక్ సభ్యుడు శ్రీ విజయ రాజ్‌కుమార్ గారు జాతీయ విప్లవమూర్తి నేతాజీబోస్ జీవితమునుగూర్చి రచించిన గ్రంథమిది.

విపిన్‌చంద్రపాల్, సి. ఆర్. దాస్, జె. యమ్. సేన్‌గుప్తవంటి ప్రఖ్యాత రాజకీయ నాయకులకు, అరవిందఘోష్‌వంటి ఆధ్యాత్మిక వేత్త, విశ్వకవి రవీంద్రనాథ ఠాకూర్, 'వందేమాతరం' కర్త బంకించటర్జీ, జగదీశచంద్రబోస్‌వంటి శాస్త్రజ్ఞులకు పుట్టినిల్లు బెంగాలు. ఆ భూభాగములోని ప్రజలు జన్మతః ఉద్రేకపూరితులు. అందువల్లనే బెంగాలు విభజన వ్యతిరేకోద్యమం భారత స్వాతంత్ర్యసమర తొలిదశలో ఆందోళనా కార్యక్రమమునకు త్రోవచూపింది. ఈ గుణగణములనుబట్టి సైమన్ కమీషన్ సయితం భారతదేశంలోని వివిధ ప్రజలను పరిశీలిస్తూ 'heroes of Bengal' అని అంగీకరించక తప్పిందికాదు.

### శ్రీ జి. వెంకటేశ్వర్లు

అట్టి ప్రాంతానికి చెందిన బోసుబాబులో చిన్నతనంనుండికూడా విప్లవతత్వం పొడచూపుటలో ఆశ్చర్యంలేదు. కాని భారత రాజకీయరంగంలో బోస్ నిర్వహించినపాత్ర శాశ్వతంగా, చిరస్థాయిగా నిల్చిపోయింది. ముఖ్యంగా హరిపుర కాంగ్రెస్ మొదలు త్రిపురి కాంగ్రెస్ వరకూ జరిగిన రాజకీయ చరిత్ర బోస్ జీవితచరిత్రలో ఉచ్ఛదశ. ఆ సమయంలో ఆయన ప్రదర్శించిన గాంభీర్యము, ఉదాత్త వైఖరి, అచంచల ఆత్మవిశ్వాసము, అకుంఠిత ధైర్యసాహసములు, అన్నిటికన్నా మించిన ఆయన నాయకత్వము భారతీయులను ఉత్తేజితులనుచేసింది. అంతేకాదు ప్రతి భారతీయుని హృదయంలో బోస్ స్థిరనివాసం యేర్పరుచుకున్నాడు. బోస్‌పై మన హృదయాల్లోగల ప్రేమ, విశ్వాసం, ఆదరాభిమానాలు కుదిదివేయబడలేవు.

బోస్‌బాబు అదృశ్యమై దశాబ్దందాటిపోయింది. దేశ రాజకీయరంగంలో గొప్ప మార్పులువచ్చాయి. కాంగ్రెస్‌పార్టీకి రాజ్యాధికారం కైవసమైంది. ప్రజలకుస్వాతంత్ర్యం, జాతీయ ప్రభుత్వం లభించినవి. సాధారణంగా మానవస్వైజము వనుసరించి గతాన్ని విస్మరించుటకు యీ మార్పులుచాలు. కొన్నివిషయాల్లో ఆ విధంగానే జరిగిందికూడా. కాని ఒక్కరికైన స్ఫురణకువచ్చేమాత్రం యీనాటికీ ప్రతి ఒక్కరిలో ఏదో వ్యక్తంకాని ఆవేదన, అనుభూతికలుగుతవి. అదృశ్యమైన ఆ వ్యక్తి రాకకొరకు యీ క్షణంవరకూకూడా భారత జాతి పరితపిస్తున్నది. ఇక 'రాడు' అని తెలిసినపుడు పెద్దనిట్టూర్పు విడుస్తాడు ప్రతిజాతీయవాది. ఈ భావాలు అతివాదులు, వామపక్షీయుల్లోనేకాదు, కాంగ్రెస్ వారిలోనేకాదు, బోస్‌ద్వేషిస్తున్న ప్రతినిధుల నోటనుండికూడా వినువిన్నాను. అట్టివారు ఒకరు అన్నారు "బోస్ ఉంటే దేశం యిట్లావుండేదా?" అని. నేను వారిని సూక్ష్మంగా గమనించాను ఆ వ్యక్తిని. ఏదో ఆత్మీయుల ఎడబాటును సహించలేనంతటి దైన్యత, ఆవేదనను ఆయన ప్రకటించాడు.

అందువల్లనే యీ పుస్తకానికి పరిచయ వాక్యాలు వ్రాస్తూ ఆచార్య రంగాగారు కూడా యీవిధంగా వ్రాసారు. "ఒకవైపున మంత్రివర్గాలు, వాటి కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్న పరిపాలనాయంత్రాంగాల, వ్యాపారస్తుల, పారిశ్రామికవేత్తల, యింకా తదితర సాంఘిక శక్తుల సామర్థ్యాలే సంపాదిస్తే, దయకు పాత్రులైతే ఎన్నోవిధాల లాభం పొందే అవకాశాలు ప్రజలకు ప్రత్యక్షంగా కనుపిస్తున్నప్పటికీ, యీ నాటికీ ఆయన (బోస్‌బాబు) విషయంలో మనప్రజలు ఎం

—8 వ పేజీలో

## పల్లెలు

### కోట వితంతు వార్త

హైదరాబాదు పత్రికలో యిదివరలో నేను ప్రకటించినవార్త ఎం తో సహాయపడిందని మమ్మల్నిఁనందిస్తూ, మరొకవార్త పంపుతాడు సుతకంపెట్టనుకూడా ధీయ పక్షపుర పెద్ద మనిషి. ఇలాంటి వితంతువార్తలు ప్రకటింప బడవుప్పాయి!

* * *

### విశాలాంధ్ర తీర్మానాలు

21 తేది జరిగిన ఆత్మకూరుటపూర్ పత్రిక సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశంలో తెలుగురాం విశాలాంధ్రనిర్ణయం జరిగితుంటే, విషపరిణామాలు తప్పవని హెచ్చరిస్తూ ఒక తీర్మానం గావించబడింది. బొంబయిని మహా

—4 వ పేజీలో

# ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయుల జీవనస్థితి మాజీ గీతపనివారలకంటే హీనం !

### శ్రీ సి. జి. కృష్ణారావు

రానున్న జూలైమాసంనుండి ఆంధ్ర ప్రభుత్వము నెల్లూరు, విశాఖపట్టణం జిల్లాలలో గ్రాంటుబడులను స్వాధీనము చేసుకొన దలచింది. ఈ సందర్భములో యీ గ్రాంటుబడుల గతిచరిత్రనుగూర్చి ఏర్పడనున్న భవిష్యత్తునుగూర్చి డిసెంబరునెల 9, 23 తేదీల జమీన్‌రైతు పత్రికలలో విశదముగా తెలియజేసి యుంటిని.

ఈ రెండు జిల్లాలలో కలసి మొత్తం దాదాపు నాలుగువేలమందికిపైగా ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయులు పనిచేయుచున్నారు. ప్రారంభ ఖర్చులక్రింద శాంక్షనుచేయబడ్డ ద్రవ్యము 172 వేల రూపాయలు యీ రెండు జిల్లాలలోని పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలుగా మార్చుటకు తగు పథకముల తయారు చేయుటకు ప్రారంభములో వసతి, ఉపకరణ సౌకర్యము లేర్పరచుటకేచాలదు. ఇదిగాక పైపెచ్చు ప్రస్తుత మాపాఠశాలల నడపుచున్న మేనేజర్లకు తగిన కాంపెన్‌సేషను యివ్వవలసి యున్నది. ఇందులకు మరికొంత ద్రవ్యము కావలయును.

ఇక యీ పాఠశాలలు ప్రభుత్వపరమైన పిదప ప్రభుత్వ అధికారసిబ్బంది (డి. ఇ. ఓ. డిప్యూటీ యినస్పెక్టరులు, గుమాస్తాలు) అధికముగా కావలయును. పాఠశాలల నడక ఖర్చు పూర్తిగా ప్రభుత్వము భరించవలెను. ఈ రెండు జిల్లాలలోని పాఠశాలల నిర్వహణ ఖర్చునకు మాత్రమే కనీసము సాలుకు నాలుగు లక్షల రూపాయలు కావలయును. ఇక ఉపాధ్యాయులకు జీతములలో అధికముగా ఉపాధ్యాయు నొక్కంటికి సెకండరీ గ్రేడయిన రు 11 లు, హయ్యరు గ్రేడయిన రుకలు యివ్వవలయును. వీటికితోడు ఇంటిఅద్దె అలవెన్సు, T. P. F. కాంట్రిబ్యూషన్ ఇంక్రిమెంటు వగైరాలు భరించవలెను. ఇందులకే రెండు జిల్లాలకు సాలుకు దాదాపు 8 లక్షల రూపాయలు అధికముగా కావలెను. ఇట్టి పరిస్థితులలో సాలీనా ఖర్చు క్రింద శాంక్షన్‌చేయబడ్డ 3,34,700 రూపాయల ద్రవ్యము ఏమూలకు సరిపోవునో యోచించవలసి యున్నది.

ఈ సందర్భములన్నిటిని పురస్కరించుకొని పరిస్థితుల కూలంకషముగా పరిశీలించిన తెరవెనుక భాగవతము గోచరింపగలదు. ఇంతకూ సారాంశము యీ పాఠశాలలమార్పు జరిగినను ఉపాధ్యాయులకు వేతనములు యథా ప్రకారము, అంటే యిప్పుడిస్తున్న జీతములే యివ్వబడును.

ఇక సరాసరి హాజరు విషయములో కప్పుస్వామికమిటీ రిపోర్టుననుసరించి 20 నుండి 35 కు సరాసరి హాజరుసంఖ్య పెంచబడును. పైపెచ్చు హయ్యరు ఎలిమెంటరీ సెక్షన్ ఎత్తివేయబడును. తద్వారా నెల్లూరుజిల్లాలో

—9 వ పేజీలో



# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## సుభాస్‌బాబు విగ్రహప్రతిష్ఠ: లోహియా రాక

## సంతపేట హత్యాకారులకు యావజ్జీవ శిక్ష

## స్వర్గీయ కోడూరు బాలకోటారెడ్డి



## సంతాపం

## స్మారకచిహ్న సభ

6–2–56 తేది పొట్లపూడిలో

## రిపబ్లిక్ దినోత్సవం

## పెదపవనిలో గాంధీజీ విగ్రహావిష్కరణ

# క్షయాసుపత్రి డాక్టరు రాజగోపాల్‌గారి బదిలీ

## కాలజ్ఞాన తత్వాలు

యస్. కె. పాటిల్

ఆజాద్

## నమ్మ నమ్మకపో-

### 7 సం. బాలికకు 32 వాతలు!

తల్లిలేని అనాధబాలికకు 7 సం. బిడ్డకు 32 వాతలు పెట్టిన ఆ బిడ్డల కల్లతల్లి.

ఆసుపత్రిలో చేరిస్తే కేసవుతుందని దాచిపెట్టి చికిత్స చేయిస్తున్నారు. అయితే ప్రమాదం తప్పించుకుంది.

ఈ రహస్యం ఊరివాళ్ళందరికీ తెలిసింది.

ఈ అన్యాయం సహించవలసిందేనా!

— ఆకాశరామన్న, భూలోకం

నేరం చేసినవారి పేరుగాని, వ్రాసినవారి పేరుగాని లేకుండా యిలాంటి ఆకాశరామన్న వార్తల వల్ల ఎవరికిమాత్రం ఏమి ప్రయోజనం?

సం॥జా॥రె.

## పెండ్లికట్నం రు 25 లు

నెల్లూరు వెంకట్రామానాయుడు,
పత్రికాధిపతి.

"అతివాద దుందుడుకు విధానాలు, పెత్తందారి మనస్తత్వం, అవకాశవాద రాజకీయాలు జిల్లాలోని పార్టీ ప్రజాసేవాలకు మరింత తీరని నష్టాన్ని తెచ్చాయని నానమ్మకం"

## వ్యాఖ్య అనవసరం

— మా రాజకీయ వార్తా పేరుడు

## ఆంధ్రభావతరంగాలు

(మొదటిపేజీ కొనస)

— మా రాజకీయ పరిశీలకుడు.

## నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ

(12 పేజీ కొనస)

పత్రికలకెక్కి, ప్రబల్లో చర్చనీయాంశమైనపుడు, తప్పు ఎవరుచేసినా ఖచ్చితముగా ఎదుర్కొవలసిందేనని జిల్లా సెక్రెటేరియట్ దృష్టికి తెచ్చినాలెక్క పెట్టక, నేరిరోజులు తెల్పకుండా నానవేసి, తీరనితప్పు అయినతర్వాత, పత్రికలకు ప్రకటనమాత్రమేయివ్వాలని, అదేదెబ్బ తిన్నాతనుటకు సాకిగాతేచ్చదెబ్బ కాకుండా వాయిదు సలహాతోచెయ్యాలని నిర్ణయించారు."

## పార్టీలెక్కల దగా!

## పార్టీ కాసనసభ్యులు

## శ్రీ స్థానం నరసింహారావుగారికి 'పద్మశ్రీ' బిరుదు



# లక్ష్మమ్మ హత్య కేసులో ముగ్గురికి యావజ్జీవ ఖైదు

## శతవృద్ధుడు రాఘవదాసు కవిగారి అస్తమయం

## క్షయడాక్టర్ రాజగోపాల్ గారి బదిలీ

## శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం

నెల్లూరు

పెనుబల్లి రమణారెడ్డిగారు,
రు 1000 లు

రు 2500 లు

## నెల్లూరు – మద్రాసు బస్సురాటు

## సింహపురి వాణిజ్యమండలి

## మళ్లీ రక్తదానం

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| పాత మొలకలు నం 1 | | రు. 260–0–0 |
| క్రొత్త ,, | ,, | 210–0–0 |
| క్రొత్త జి. బి. 24 ,, | | 225–0–0 |
| సిరాజి | ,, | 205–0–0 |
| | 1.8 | 33–12–0 |
| | 1.8 | 32–8–0 |
| | 1.8 | 9–12–0 |
| | | 1–10–0 |

| | |
|---|---|
| | 62–0–0 |
| | 60–0–0 |
| | 1–11–0 |


::: ఉషా ప్రింటర్సు :::

నెల్లూరు

—బి. రంగయ్య


## జిల్లాకోర్టు

O. S. 201 of 50  E. P. 195 of 55

S. C. No. 338 of 1955.

17–2–56 తేదీ ఉదయం 11 గంటలకు


## వృత్తివిద్య-గ్రామపరిశ్రమలు (16 చార్టులసెట్)

20" x 30" సైజు పటములు వెల 16 గల సెట్టు రూ. 8–0–0 లు.

వెంకట్రామా అండ్ కో., - ట్రంకురోడ్డు - నెల్లూరు

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
O. P. No. 43 of 1955.

చక్కా రాజగోపాలరావు గారు—పిటీషనర్లు
చక్కా రాజ మున్నిస్వామి —రెస్పాండెంటు.

లేటు చక్కా రాజ లక్ష్మినరసింహంగారి నవ స్థావరజంగమ ఆస్తికి సక్సెషన్ సర్టిఫికేటు పొందుటకు పిటీషను దాఖలు చేసినందుకు 13-2-56 తేదీకి వాయిదా వేయబడియున్నది. గనుక యెవరికైనా ఆక్షేపణలున్న యెడల పై వాయిదా నాడు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—వి. రాజగోపాలరావు,
పిటీషనర్ల అడ్వొకేటు,





జవాన్‌మల్ గనేశమల్ & కంపెని
నగల వ్యాపారం — నెల్లూరు

## లారీ డ్రైవర్లు కావాలి

అనుభవము, యోగ్యత కలిగిన మంచి లారీ డ్రైవర్లు కావాలి. యెక్కడ వుండమన్నా, యెక్కడకు పొమ్మన్నా పొయ్యేటట్లు వుండాలి. మంచి జీతము - మంచి సర్వీసు.

యం. బి. యస్. లిమిటెడ్.
నెల్లూరు.


స్థాపితము 1920 సంవత్సరము

## కుష్టు - బొల్లి

సమస్త చర్మ వ్యాధులకు గ్యారంటీ చికిత్స
కేటలాగు, సలహా, ఉచితము.

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
H. O. గోపాలపురం—తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచి: కాపువీధి - నెల్లూరు

## నారసింహ లేహ్యం



బంగారుతో చేసినది. మేహము, నీరసము, నిస్సత్తువ, శుక్లనష్టం, అతిమూత్రమును హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును.
20 తు॥ జాడీ రు. 3-4-0 లు, పోస్టేజి రు. 0-15-0 లు. మా కేటలాగు ఉచితం.

ఎ. కె. ఎ. అండ్ కో.,
ఆయుర్వేదసమాజం. పెరిదేపి. నెల్లూరుజిల్లా

## పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)
(Trade Mark No. 154751)

మందు ఆరోగ్యంగాపనిచేస్తుంది. అవ్యాధి మున ముఖ్యాలనివారిస్తుంది. దిగులుపడవద్దు. మందు రూ. 8-12-0 లు.

బొమ్మా జితేంద్రి
(బొమ్మా కేశవులు ? కుమారుడు)
నెల్లూరు


# గ్రంథసమీక్ష

(5 పేజి తరువాయి)

మను ఆసక్తిగా శ్రద్ధ ప్రదర్శిస్తున్నారు?...అంతే కాదు వారు (ప్రజలు) ఈ త్యాగాలు, అనుభూతులు కావడానికి బోస్ ధైర్యసైర్యాలు, త్యాగాలు చాలు. ఆ త్యాగాన్ని మాతోని ప్రజలు గర్వపడుతున్నారు, తృప్తిపడుతున్నారు" అనికూడా శ్రీ రంగాగారు వ్రాసిన దానితో భేదాభిప్రాయం లేదు.

మరోక విషయంకూడా శ్రీ రంగాగారు ప్రస్తావించారు. స్వరాజ్య భారతదేశంలో స్వరాజ్య నాయకులలో జవహర్‌లాల్ లాంటి ప్రధానమంత్రులలో ఒకడుగా మనచరిత్ర గ్రంథాలలో ఆయనకూడా స్థానంఆక్రమించి ఉండేవాడు అన్నారు. మన చరిత్రగ్రంథాలలో బోస్ స్థానమునుగూర్చి దిగులుపడనక్కరలేదు. ఉన్నచింత అంతా ప్రధాన మంత్రిపదవినిగూర్చి మాత్రమే.

"క్లిష్టభూయిష్టమైన, విపక్షులంపితమైన రాజకీయ వాతావరణంలో సుభాస్‌బాబు అవలంభించిన ఖరు, ప్రదర్శించిన పట్టుదల ఆయన్ను 'విప్లవ వీరోచిత సాంప్రదాయాల చిట్టిబాబుగా, జాతీయ స్వాతంత్ర్యసమర ధ్రువతారగా' రూపొందించినవి. వారిపట్ల ప్రజాహృదయంలోని ప్రేమవాహినిలు పెల్లుబక చేసినవి. ఆయనపట్ల వెల్లివిరిసిన ప్రేమ, గౌరవాలు అనంతమైనవి. అచంద్రతారార్కమైనవి. చరిత్రగమనంలో అదృశ్యమయ్యేవికావు. సమకాలీన ప్రపంచరాజకీయాలు గమనించేవారికి యిదొక అద్భుతవిషయం. అసాధారణ తార్కాణం, అనుపమ అనుభూతి.

ఇక బోస్ జీవితం చిన్నతనంలోనే సత్య, సౌందర్య అన్వేషణ ప్రారంభించాడు. ఇదే సమయంలో రచయిత కథనం ప్రకారం 'నెహూర్ హారో కేంబ్రిడ్జి మైదానాల్లో ఆటల్లో నిమగ్నుడై ఉండేవాడు'. అక్రమాలు అన్యాయాలపై తిరుగుబాటు-కాలేజి విద్యార్థి దశలోనే సి. యఫ్. ఓటన్ అను యూరోపియన్ లెక్చరరుకు వ్యతిరేకంగా ప్రారంభించిన ఉద్యమంతో అంకురార్పణ జరిగింది. ఆ ధైర్యసాహసాలు అవసరమైనపుడు గాంధీజీని కూడా ధిక్కరించుటకు, వెనక్కుపోలేదు. అంత మాత్రంచేత బాపూజీపట్ల బోస్‌బాబుకు గౌరవం, అభిమానం లేదనికాదు. త్రిపురి కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సందర్భమున బోస్‌బాబు ప్రమాద స్థితినిగూర్చి గాంధీజీకి టెలిఫోను లో తెలియ జేయబడినప్పటికి 'మహాత్మాగాంధి పాషాణంవలె నిశ్చలంగా ఉండిపోయాడు. అధ్యక్షుడికి (బోస్‌బాబుకు) యీ క్షణమో, మరుక్షణమో అపాయంసంభవించనున్నదనే వర్తమానం సహితం ఆయన (బాపూజీ) దయకు పాత్రంకాలేకపోయింది'. ఇది బోస్-గాంధీజీలమధ్య సంబంధాలలో విషాదఘట్టం; కాదు, దారుణసంఘటనకూడా. మానవ హృదయం కలిగిన ప్రతిఒక్కరినీ కదిలించి వేస్తుంది, కండ్లవెంబడి నీరు త్రిప్పుతుంది. అయినప్పటికీ గాంధీజీనిగూర్చి బోసుబాబు అభిప్రాయం చదవండి."భారతదేశపు ప్రఖ్యాతపురుషుని విశ్వాసాన్ని నేను పొందలేక, యితరుల అభిమానాన్ని పొందటంలో కృతకృత్యుడనైతే నాకది ఒక దుఃఖభూయిష్టమైన విషయం." ఇది వీరలక్షణం, రాజకీయ నాయకుడి మహోన్నత వైఖరి.

ఈపుస్తకం చదివినంతసేపూ యిట్టి ఘట్టాలెన్నో మన హృదయాలను కదలించివేస్తాయి, అందువల్ల బోస్‌పట్ల పాఠకుల అనురాగాభిమానాలు యినుమడిస్తవి.

అట్టి సంఘటనే మరొకటి, అతిముఖ్యమైనది. దానివల్ల పండిట్ నెహూర్ వ్యక్తిత్వం చక్కగా బోధపడుతుంది. 1929 లో లాహోర్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక సందర్భములో బోస్ - నెహూర్లకు కలయిక, సామీప్యత మితవాదులకు కంటకప్రాయమైంది. కలవరానికి హేతువుగాకూడా పరిణమించింది. గాంధీజీ ఎత్తువేశారు. నాటికి కాంగ్రెస్‌లో బాధపడుతున్న వామపక్షం దృక్పథమును అర్థంచేసికొని, విఘాతం కల్పించుటకు బోస్, నెహూర్లను వేరుచేయడం అతి ముఖ్యమని గ్రహించారు, లక్ష్యాన్ని సాధించారుకూడా. ఈ సంఘటనపై బోస్ వ్యాఖ్యానం గమనించదగినది. ఆయన యిలా వ్రాశాడు — "వామపక్ష ప్రత్యర్థిత్వాన్ని పడగొట్టాలంటే మహాత్మ గాంధీ, పండిట్ నెహూర్‌ను తనవైపుకు త్రిప్పుకోవడం అత్యంత ఆవశ్యకం. మళ్ళీ కాంగ్రెసుపై యింతకుముందు ఉన్నటువంటి యెదురులేని పెత్తనం, మహాత్మకు ఉన్న అవకాశం బుజావైంది. అయితే కాంగ్రెస్ వామపక్షపు మరదృష్టంకూడా దృఢపడింది. ఏ విధంగానంటే ఆ సంఘటన మహాత్మగాంధీ — పండిట్ నెహూర్లమధ్య రాజకీయ ఒడంబడిక జరగటానికి దోహదం కల్పించింది......అప్పటి నుంచీ పండిత జవహర్‌లాల్ నెహూర్ మహాత్మను అమితంగా బలపర్చేవాడుగా మారిపోయాడు ...... పండిట్ నెహూర్‌స్థానం చాలాతమాషాఅయింది. ఆయనఉద్దేశాలు, అభిప్రాయాలు వామపక్షవిధానంలో ఉంటాయి. తనంతటతానే పక్కా సోషలిస్టునని చెప్పుకుంటాడు. అయితే ఆచరణలోమాత్రం గాంధీజీ నమ్మినబంటు." పై ఒడంబడిక ఫలితంగా, అంతవరకూ నేస్తంగా వుంటూవచ్చిన బోసు బాబుకు, నెహూర్ వర్కింగ్ కమిటీలో స్థానంలేకపోయిందంటే సౌమ్యమనస్కులు, నిష్కపటులైన హృదయాలు తల్లడిల్లిపోవూ? కాంగ్రెస్ చరిత్రను పరిశీలిస్తే దాని అధినేతల అనుగ్రహానికి పాత్రులుకానివారు ఒక నిర్ణీత పద్ధతిలో అణచివేయబడతారని రచయిత చేర్కొన్న సత్యం. అదేవిధంగా బోస్ బాబుకూడా చివరకు కాంగ్రెస్‌నుండి బహిష్కరణ తప్పలేదు కాని, అణచివేయబడలేదు. అయినప్పటికి బోస్, నెహూర్‌ను గొప్ప జాతీయ నాయకుడుగా గుర్తించకపోలేదు. ఆయనపైగల గౌరవ, విశ్వాసాలకు చిహ్నంగా, తన ఆజాద్ హింద్ ఫౌజులో నెహూర్ పేరట ఒకదళం నిర్మించాడు.

కలకత్తాలోని 'హాల్‌వెల్ మాన్యుమెంటు' తొలగింపుకు ప్రారంభించిన ఉద్యమంలో బోస్ అరెస్టు జరిగిన తర్వాత జైలులో ఉపవాసం ప్రారంభిస్తూ ఆయనచేసిన ప్రకటన చరిత్రాత్మకమైనది. దానిలో రాజకీయ సిద్ధాంతం, ఆధ్యాత్మికచింత, సేవాత్యాగముల మహాత్మ్యం మిళితమై యువకులకు నిర్బంధ పాఠ్యభాగంగా ఉపకరిస్తుంది. దానిలోనివి నాలుగు మాటలు: "ఒకవ్యక్తి ఒక సిద్ధాంతం కోసరం బ్రతికినా, చచ్చినా, ఆ అనుభవం కంటే అత్యున్నతమైన సంతోషం, ఆనందం యింక దేనిలోవుంది?... ఒక వ్యక్తి మరణించవచ్చు. అయినా జాతి సజీవంగానే ఉంటుంది...అన్యాయం, అక్రమాలతో సంధిపడేదానికంటే ఘోరం మరొకటి లేదనేవిషయం మరిచిపోవద్దు ... అధమత్వానికి విరుద్ధంగా జరిగే యుద్ధంలో పవిత్రత యిమిడి ఉంది."

స్వదేశంనుండి అదృశ్యమైన తర్వాత బోసుబాబు చేయదల్చినదేమిటి? చేసిందేమిటి? అని ప్రశ్నించేవారు కొందరు లేకపోలేదు. దానికి జవాబు: చేసినదేమిటి అనగా పొట్టకూటికోసం బ్రిటిషు ప్రభుత్వ సైన్యాల్లో చేరిన వారిని ఉక్కుమనిషులవంటి దేశభక్తులుగా మార్చుట.

తుదకు: 1947 లో బ్రిటిష్‌వారు మనదేశంనుండి తట్టాబుట్టలతో ప్రజల కాళ్లలో బోస్‌బాబు సృష్టించిన జాతీయ సైనికుల విచారణ సందర్భమున జరిగిన దేశవ్యాపిత ప్రదర్శనలు, ప్రజల ఆగ్రహావేశాలు కొన్ని. అన్నిటికీ మిన్న మించినది — యీదశా ప్రజలు బ్రిటిష్ ప్రభుత్వంతో తలపడడం సంభవిస్తే ఆ పోరాటానికి అజాద్ హింద్ సైనికులు తోడ్పాటును గూర్చిన భీతి బ్రిటిష్‌వారికి కలతపెట్టింది.

ఏదినిట్టి నేతాజీ బోస్ దేశ స్వాతంత్ర్య సిద్ధికి దోహదం చేశాడా, లేక విఘాతం కల్పించాడా అన్న సందేహం సులభంగా తీరపోతుంది.

'దేశభక్తుల మకుటమైన' యిట్టి వీర భారత పురుషుడి చరిత్రను శ్రీ విజయరాజకుమార్ గారు చక్కగా వర్ణించి ఆంధ్రప్రజకు అందించారు. తరతరాల యువకులకు యిది ఒక పఠనీయ గ్రంథంగా వెలామణి అవుతుంది.

ఆచార్య రంగాగారి 'పరిచయం' సుదీర్ఘంగా ఉన్నప్పటికీ, పరోపాలో జరుగనున్న అఖిల భారత కిసాన్ మహాసభ సందర్భమున గాంధీజీకి 'జాతీయ ఆత్మగౌరవానికి' భిన్నంగా యిచ్చిన ఆదేశం, ఆ సమయంలో సూరదృష్టి కల్గిన బోసుబాబు రంగాగారిపక్షాన నిలబడుటకు ప్రదర్శించిన నైతిక ధైర్యం మొదలగు విషయాల వివరాలు నేటి యువకుల్లో చాలామందికి తెలియవు.

రచయిత, రచనలను గూర్చిన విషయాలు: భాషలో ఒడుదుడుకులు ఉన్నవి. దీర్ఘాలు ఒత్తులు మొదలగు అచ్చుతప్పులు అసంఖ్యాకంగా ఉన్నాయి.

రచయిత 'బోస్‌మనోభావం' అను శీర్షిక క్రింద (185వ పేజీ) 'యీనాటి సోషలిస్టుల మాదిరిగాక' అని సోషలిస్టులపై ఒక విసురు విసిరారు. దీనికిగల కారణాలేమిటో తెలియచేయలేదు. మానవత్వం, దేశభక్తి, సేవాత్యాగముల్లో, ప్రజలను ప్రేమించడంలో నేటి సోషలిస్టుల్లో, వారి నాయకుల్లో రచయితకు కన్పించిన లోపములేమిటో బోధపడుటలేదు. రాజ్యాధికారం సంప్రాప్తం కావడంతో గతంలోని మహాదాశయాలను, మహోన్నత లక్ష్యాలను విస్మరించి నటువంటి కృతఘ్నులు కారు సోషలిస్టులు. బోస్‌బాబు పదేపదే నొక్కి చెప్పినట్లు అన్యాయాలతో, అక్రమాలతో రాజీపడ్డం నేరంగా సోషలిస్టులు భావిస్తున్నారు. బోసుబాబు ప్రారంభించిన కార్యక్రమాన్ని పూర్తిచేయుటకు, లక్ష్యాన్ని సాధించుటకు అవసరమైన చిత్తశుద్ధి, సేవా, త్యాగముల్లో నమ్మకము, ప్రజాస్వామ్యంలో విశ్వాసం కల్గినవారు సోషలిస్టులని రచయిత త్వరలో గ్రహించ కల్గుతారని నా ప్రగాఢ విశ్వాసం.

---

# పంచాంగం

## దేశ స్థితి

శని రాహువులు, వృశ్చికరాశి. సంచారము వలన, శాస్త్రరీతి; దేశమున చోర మరణ జన పతిక్షిప్త, క్షోభ అరాచకములు తప్పతేగి యున్నవి.

### జనవరి తిథులు

| | | | |
|---|---|---|---|
| 28 | శని బహుళ | పాడ్యమి | సా. 5-49 ని॥ వ. |
| 29 | ఆది | విదియ | సా. 3-54 ని॥ వ. |
| 30 | సోమ | తదియ | ప. 2-34 ని॥ వ. |
| 31 | మంగళ | చవితి | ప. 1-30 ని॥ వ. |

### ఫిబ్రవరి తిథులు

| | | | |
|---|---|---|---|
| 1 | బుధ | పంచమి | ప. 12-46 ని॥ వ. |
| 2 | గురు | షష్ఠి | ప. 12-41 ని॥ వ. |
| 3 | శుక్ర | సప్తమి | ప. 1-5 ని॥ వ. |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

# ★ మనదేశం ★

(3 పేజీ తరువాత)

అంగీకార యోగ్యమైన పథకం ఆమోదించ బడగలదని చేరుతున్న వార్తలు హర్షదాయక మైన విషయం. నూటికి 56 మంది జనాభా గల పంజాబీ సుభాను ఏర్పాటు చేయాలని, సిక్కు పంజాబు, హిందూ పంజాబు, హిమాచల ప్రదేశ్‌లను మాత్రమే పంజాబు పరిమితమై, మూడు రాష్ట్రాలను విడివిడిగా శాసనసభలను, గవర్నర్లను ఏర్పరచాలనేది అకాళీల వాదం. హిమాచల ప్రదేశ్ ను విడి రాష్ట్రంగా వుంచి, ఢిల్లీ పరిసరాలను పెంచి మిగిలిన పంజాబు, పెప్సూ ప్రాంతాలను పంజాబు రాష్ట్రంగా నిర్మించాలనేది కాంగ్రెస్ హైకమాండు అభిప్రాయంగా వున్నట్లున్నది. ఈ రాష్ట్రంలో సిక్కులు నూటికి 40 వంతు ఉంటారు. కాని ఫజలాలీ సంఘ నివేదికలో సూచించిన ప్రకారం అల్పసంఖ్యాక భాషా వర్గాలకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటులో కాంగ్రెసు హైకమాండు పదకము నే సిక్కులు ఆమోదించడం వారికి లాభదాయకం. ప్రతాప సింగ్ కైరాన్ మంత్రివర్గంలో అకాళీల ప్రతినిధులకు చోటివ్వగల పక్షంలో అకాళీల భయాందోళనలు, అపోహలు తొలగిపోగలవు. ఇప్పటి పంజాబు విషయంలో ఏలాంటి నిర్ణయాలు జరగకపోయినా, కాంగ్రెసు కాయకులతో అకాళీ నాయకుల సమాలోచనల ఫలితంగా అందరికీ సమ్మతమైన పరిష్కారం కుదరగలదనే ఆశించవచ్చు. ప్రజాస్వామ్య విధానాల ప్రకారం తమ నిర్ణయాలకు అందరి ఆదరణ పొందడం భారత ప్రభుత్వ ఆశయం కాబట్టి, దేశ క్షేమం దృష్ట్యా అకాళీ నాయకులు కూడా సర్దుకుపోవడం అత్యంతావశ్యక మైన విషయం.

◆ ◆ ◆

## ద్విభాషా రాష్ట్రాలు

ప్రభుత్వ నిర్ణయాల తర్వాత ఏర్పడిన పరిస్థితిని చర్చించుటకు సమావేశమైన కాంగ్రెసు కార్యవర్గానికి నేటి పరిస్థితి అసంతృప్తి కలిగించడం సహజం. దేశం అంతటా ద్విభాషా రాష్ట్రాలను ఏర్పరచినట్లయితే దేశైక్యతను కాపాడవచ్చునని, ఇందుకు మొదటి మెట్టుగా బెంగాల్ బీహార్ రాష్ట్రాలను ఏకం చేయాలని ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలసి తెచ్చిన సూచన, జాతీయైక్యత దృష్ట్యా సముచితమైనదే. భాషారాష్ట్ర దురభిమానం వెర్రితలలు వేస్తున్న నేటి పరిస్థితులలో ద్విభాషా రాష్ట్ర ప్రతిపాదన సరైన విరుగుడు కాగలదు. ఈ అభిప్రాయాన్ని ప్రధాని నెహ్రూ బలపరచడం, దేశంలో పెద్దనాయకులు ఈ సూచనకు సుముఖులుగా వుండడం చూస్తే ఈ భావానికి ఇంకా బలం లభించగలదనే ఆశించవచ్చు. ఇదే జరిగితే దక్షిణ ప్రాంతాలకు కూడా యీ పద్ధతిని వర్తింపజేయుటకు వెనుకాడగూడదు. అప్పుడు ఉమ్మడి గవర్నర్లు, ఉమ్మడి పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, మండల సలహా సంఘాల ఏర్పాటు కేయ నవసరముండదుకూడా. కావున ద్విభాషా రాష్ట్ర సూచనను ప్రశాంత చిత్తంతో పరిశీలించడం ఎంతైనా అవసరం.

◆ ◆ ◆

## జాతీయాభివృద్ధి సమితి నిర్ణయాలు

రెండురోజుల సమాలోచనల అనంతరం భారీ, యంత్ర నిర్మాణ పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తూ పబ్లిక్ రంగాన్ని విస్తృత పరచడానికీ, ఆదాయాలలో సంపదలో తారతమ్యాన్ని తగ్గించడానికై పబ్లిక్ ప్రయివేటు రంగాలలో ఆదాయాలపై పరిమితులు పెట్టాలనీ జాతీయాభివృద్ధి సమితి నిర్ణయించడం చూస్తే భారత ప్రభుత్వం అతివాదంపైపు మొగ్గిందనీ, సోషలిస్టు సమాజస్థాపన లక్ష్యంలో ముందడుగు వేస్తున్నదనీ స్పష్టమౌతున్నది. ఆదాయాలకు పరిమితులుంచేటప్పుడు, రైతులకొకవిధంగా, పరిశ్రమాధిపతుల విషయంలో వేరొకవిధంగా, ఉద్యోగవర్గం విషయంలో మరొక విధంగా తారతమ్యాలు లేకుండాచూడడం న్యాయం. ప్రైవేటు యజమానులకు ప్రత్యేక సదుపాయాలేర్పాటు చేయడం సాధ్యంకాదనీ ప్రధాని నెహ్రూ చెప్పడం చూస్తే ఇకపై పరిశ్రమలపై ప్రభుత్వయాజమాన్యం వహించమన్నదని స్పష్టమౌతున్నది. భీమా వ్యాపారమును ప్రభుత్వం జాతీయంచేయడం, ఆ మార్గంలో మొదటి మెట్టు అనవలసియుంది. బ్యాంకులను కూడ ప్రభుత్వం త్వరలో జాతీయంచేసినా మనం ఆశ్చర్యపడ నక్కరలేదు. దీనినిబట్టిచూస్తే, 1948 పారిశ్రామిక విధానం మార్పు చేయబడగలదనిపిస్తున్నది. కావున యికపై కలవారు అంటోశ వనప్రాధాన్యత యివ్వకుండా, పరిస్థితులనుబట్టి వ్యవహరించడమే సమంజసం కాగలదు.

—— (తే. 24–1–56)

## ఎయిడెడ్ పాఠశాలలు

[5వ పేజీ తరువాత]

వెయ్యి మంది, విశాఖపట్టణంలో తొమ్మిది వందలమంది ఉపాధ్యాయులు రిట్రెంచి చేయబడుట తథ్యము.

1953లో ఉమ్మడి మద్రాసురాష్ట్ర శాసన సభ తీర్మానించిన ప్రతి ఉపాధ్యాయునకు రు 3 లు అధిక వేతనమును యిచ్చుటకు మన ఆంధ్రరాష్ట్రము మొత్తము మీద షుమారు 8 లక్షలురూపాయలు చాలును. ఈ మొత్తమునే అధికముగా ఖర్చుపెట్టుటకు వెనుకాడుచు సదరు తీర్మానమును బుట్టదాఖలు చేసిన ఆంధ్ర ప్రభుత్వము, యీ రెండు జిల్లాలకే దాదాపు సాలుకు 12 లక్షల రూపాయలు అధికముగా వెచ్చించి ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలుగా మార్చుట హాస్యాస్పదముగను, ఆనాలోచనీయాంశముగను యున్నది.

ఈ ఎయిడెడ్ పాఠశాలలందలి ఉపాధ్యాయుల కష్టములు, పాఠశాల కష్టములు, పాఠశాల విషయములు, సదరు పాఠశాల మేనేజర్లలలో కొందరు తప్పుత్రోవల ప్రవేశించునట్లు చేసిన ఆచరణయుక్తముగాని ప్రభుత్వ చట్టములు మున్నగు విషయములేమియు గా॥ మన శాసన సభ్యులకు తెలిసినట్లు లేదు. ఈ ఎయిడెడ్ ప్రాథమిక విద్యా విధానములోని లోటుపాట్లు తెలియకపోవుట చేతనే యీ శాసన సభ్యులు సప్పస్వామి కమిటీ నివేదికను ఏకగ్రీవంగా అంగీకరించి యుండవచ్చును. లేనిచో సదరు నివేదిక ప్రకారము 40% ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయులు ఉద్యోగాలువూడి నిరుద్యోగుల గుట పీకిక్కట మేనా? ఇందు ఒకరిద్దరు ఉపాధ్యాయ ప్రతినిధులమని చెప్పుకొనేవారి తప్పు కూడా యున్నదని చెప్పకతప్పదు. వీరు వాస్తవిక పరిస్థితుల దాచిపెట్టి ద్వేషపూరితమైన, యీర్ష్యా వైషమ్యముల ఉన్మత్తతలో ప్రవర్తిస్తున్నారు. వీరు "బూర్జువా – ప్రొలిటేరియట్" గాలిసోకిన వారగుటచే "మేనేజర్ల శబ్దము" పైగల ద్వేషముతో కుదకు 15% M. G. ధనముతోనే ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలుగా నడపవచ్చునని ప్రకటనలుగావించారు. ఇట్టి సంకుచిత ప్రకటనతో వీరెన్నటికీ ఉపాధ్యాయులకు మేలుచేయలేరు. వీరి ముఖ్యోద్దేశము పెత్తనదారి రాహిత్యమే! ఇది "మద్యపాన నిషేధమును వ్యతిరేకించే త్రాగుబోతు పెద్దలు, మద్యపాన నిషేధమువల్ల త్రాగుబోతు తనమెక్కువైన"దని ప్రచారము చేయునట్లున్నది. ఆచరణయుక్తముగాని ప్రభుత్వ శాసనములకు అనుభవములేనిసలహా తోడ్పడితే ఫలితము మాగవిద్యార్థిప్రశ్నకు అంధోపాధ్యాయుని జవాబులాగాయుండును.

ఇంతేగాక ఆంధ్రప్రభుత్వపు విద్యాశాఖ ఉపాధ్యాయుల రిట్రెంచి చేయుటకే ప్రాధాన్యత ప్రాముఖ్యతలు చూపిస్తున్నది. ఆవిధముగానే పథకములుకూడా తయారుచేశారు. ఈ విద్యాశాఖాధికారులలోకూడా కొందరు అభివృద్ధి నిరోధక శక్తులున్నట్లు కన్పట్టుచున్నది. ఒకప్రక్క యీ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాల మేనేజర్లు 15% M. G. ద్రవ్యము పట్టణములలో ప్రస్తుత భవన బాడుగలకే సరిపోవుటలేదని మొర్రోయంటూ మొరపెట్టుకొనుచుంటే, విద్యాధికారులు 50% అభివృద్ధి గ్రాంటిచ్చుచున్న రోజుల మాదిరి, పట్టణములలోగూడా పిల్లవానికి 9 చ. అ. స్థలము కావాలంటారు. ఇచ్చే ఆ కొద్ది భరణపుద్రవ్యము వారి యిష్టమొచ్చినట్లు తగ్గించి యిస్తామంటారు. మరి కావలసిన హంగామాలన్ని పెచ్చుగా చూపించమంటారు. ఎక్కడి న్యాయమయ్యా యిది! రానున్న జులైమాసంనుండి ఆంధ్రప్రభుత్వము ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వాధీనము చేసికొని సప్పస్వామికమిటీ నివేదికలోని సరాసరి హాజరుసంఖ్యను 20 నుండి 35 కు పెంచుటద్వారా 40% ఉపాధ్యాయులను రిట్రెంచి చేయుటకు సిద్ధపడితే, యీ విద్యాశాఖాధికారులు నెల్లూరుజిల్లాలో ఏప్రెల్ మాసమునుండే దాదాపు 400 మంది ఉపాధ్యాయులను నిలిపివేయమని మేనేజర్లకు ఉత్తర్వులనిచ్చారు. ఎక్కడనుండికిగాకో యీ విద్యాశాఖ యొకానమిస్టులా? ప్రభుత్వము, విద్యాధికారులు, యీ ఎయిడెడ్ ప్రాథమికోపాధ్యాయుల కుటుంబజీవన పరిస్థితులు మాతీగేత పనివారలకంటే హీనమని గుర్తించవలసియున్నది. ఈ ఉపాధ్యాయులలో ఏవిధమైన రిట్రెంచిమెంటు విధానము అమలుపరచబడినా అల్లకల్లోలము లేవ్వడగలవు. సామ్యవాద వ్యవస్థాపనకు గొడ్డలిపెట్టగును. గాన ఆంధ్రప్రభుత్వము మార్గదర్శకముగా తీసుకోవమని కోరుచున్నాను. ఇక ఉద్యోగములు వూడిపోతూవున్న ఉపాధ్యాయులంతా వెంటనే సభలు జరుపుకొని తమ కష్టనష్టములు రాష్ట్ర కేంద్రప్రభుత్వములకు తెలుపుకొనుట కంటే చేయుగల్గింది మరేమియు లేదు.

## దేశాభ్యుదయం

(3 పేజీ తరువా)

● 1950–51 లో ప్రత్తి ఉత్పత్తి 29 లక్షల బేళ్లు. అదే 1954–55 లో దీని వుత్పత్తి 43 లక్షల బేళ్లకు అధికమయింది.

● వ్యవసాయ పరిశోధన, అభివృద్ధిక్రింద రెండవ ప్రణాళికా కాలంలో, 38 కోట్ల రూపాయలు వ్యయపరచబడుతుందట.

● 1955 అక్టోబరులో రోజన సరాసరి 2,55,000 టన్నుల సరుకులు రైళ్లకెక్కించబడినవి. ఇదే ఆహారపదార్థాలైతే, తలకు 16 ఔన్సుల వంతున 16 లక్షల మందికి సంవత్సరం పొడవునా తిండిపెట్టవచ్చు.

● కేంద్ర ప్రభుత్వం 44 స్కాలర్‌షిప్పు స్కీములను ప్రవేశపెట్టింది. ఇందులో 27 విదేశాలలో విద్యనభ్యసించేవారికి, 17 దేశంలోనే వున్నతవిద్య చదివేవారికి వుద్దేశించబడ్డాయి.


**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరం చందా | 6–8–0 |
| అర్థ సంవత్సరానికి | 3–8–0 |
| విడిప్రతి | 0–2–0 |


## నెల్లూరు డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 158 of 54. E. P. No. 290 of 55.

ఆలూరు బక్కయ్య (ఫ్రూఫ్) చిన్నయ్య ... —వాది.

వల్లపూడి రాగమ్మ వగైరా ... —ప్రతివాదులు.

వాదితరఫున దాఖలైన పెద్యూలు:- నెల్లూరు రె. డి. ఇలాకా ముత్తుకూరు సబ్ రిజిష్టరులో చేరిన మల్లూరుమజరా కుమ్మరగుంట గ్రామములో ప్రతివాదులకు హక్కుఅనుభవము గల భూముల వివరము:-

| | పట్టా | సర్వే | బాపతు | విస్తీర్ణం | క్రయం |
|---|---|---|---|---|---|
| (1) | నె 276 రు | నె 97/6 రు | మాగాణి | య 0—94 ట్లు | |
| (2) | నె 296 రు | నె 117/2 రు | ,, | య 1—10 ట్లు | రు 940/- |
| (3) | నె 296 రు | నె 207/6-Aరు | ,, | య 1—76 ట్లు | రు 2500/- |
| (4) | నె 9 రు | నె 188 రు | మెట్ట | య 39—70 ట్లలో సమిష్టిన య 3—0 ట్లు | రు 600/- |
| (5) | నె 10 రు | నె 187 రు | మాగాణి | య 0—14 ట్లు | రు 100/- |

2 & 3 ఐయిటములు ప్రతివాదులు గవర్న మెంటువారికి పెట్టియుండు 500–0–0 రూపాయలు అనుమానముకు లోబడి క్రయం రూ. 2500/- లు.

పై యావదాస్తిని నెల్లూరు జిల్లాకోర్టు ఆవరణములో 20—2—1956 తేదిన బహిరంగమైన వేలం వేయబడును. —కె. వి. రమణారెడ్డి – వాదిఅడ్వకేట్.

## శ్రీకాకుళం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 631 of 53. E. P. No. 253 of 55.

అట్టల యర్రమ్మ—వాది. చవిటుపల్లి యర్రయ్యవగైరాలు—ప్రతివాదులు.

వేలంప్రకటన:- యీ నెంబరు డిక్రీపైకం వగైరాలుక్రింద 5.వ ప్రతివాదికి హక్కు అనుభవముబుంగలపట్టీలో వివరించినటువంటి నరసన్నపేట సబ్ డి॥ ఇలాకా దండులక్ష్మీపురం మధురా కొత్తరేవు గ్రామములో యీ దిగువ వివరించినటువంటి X॥ జీ॥ పట్టాం భూములు 6–2–1956 తేదిన పగలు 11 గంటల నుండి సా॥ 5 గంటల వరకు పై కోర్టువా॥ చెనుకుట వేలము వేయబడును.

| | | | | |
|---|---|---|---|---|
| (1) | సర్వే నె. 386/3 రు | య 0—25 ట్లు | య 0—25 ట్లు న. పాట | రూ. 125/- |
| (2) | 386/1 | 0—68 లో | 0—25 | 125/- |
| (3) | 300/1-A | 1—38 లో | 0—69 | 350/- |
| (4) | 386/1 | 0—68 లో | 0—25 | 125/- |
| (5) | 361/1-C | 1—42 లో | 0—71 | 350/- |
| (6) | 512/12 | 0—10 ట్లు | 0—10 | 50/- |

—మొత్తం: య 2—25 ట్లు.

—వి. సత్యనారాయణ – వాది ప్లీడరు.

### శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో

O. S. 177 of 52. E. P. 323 of 55.

పశ్రీశ్రా చంద్రమ్మ —వాది.
కవిటు లక్ష్మన్న —ప్రతివాది.

శ్రీకాకుళంజిల్లా టెక్కలి పఱ డి॥ వారి షురాకా యలమంచిలి గ్రామం తా॥ ప్రతివాది తాలూకు గవర్న మెంటు జిరాయితీపల్లం:-

(1) పూను వెమునుమని స. నె 193/6 రు పూరా యు 0-60 ట్లు శిస్తు రు 3-12-0 లు.

(2) పెరటువుర్రు 2: స. నె 143/8 రు యు 2-74 ట్లు కల్లి నయ్యన్న, యీ అప్పడు గార్ల 2/3 గాక ప్రతివాది తా॥ 1/3 వంతు యు 0-91 ట్లు. శిస్తు రు. 5-11-0 లు.

వేలము కావలసిన భూమికి హద్దులు వాది ప్లీడరు గారి ఆఫీసులో దొరుకును.

పదను రెండుపర్యాయిలు పై కోర్టువారియెదుట 20-2-1956 తేదిన వేలము వేయించబడుచున్నవి. 1-వ లాటు పాట మొత్తం రు. 200/-
2-వ ,, రు. 350/-

—యి. యల్. నారాయణ, వాదిఅడ్వకేటు.

### కావలి డి॥ ము॥ కోర్టులో

S. C. No. 705 of 1955.

బువ్వన లక్ష్మిరెడ్డి, సాకీను. వింజమూరు. ఉదయగిరి తాలూకా —వాది.

బొద్దిపూరి కామమ్మ (భర్త నారాయణ) సా॥ వింజమూరు. ఉదయగిరి తా॥ —ప్రతివాది.

ప్రతివాది అనువారికి:- వాదికి ప్రతివాది ఆ వాల్లా పడిన బాప్తు అసలు ఫాయిదాలు రూ. 174-0-0 లకు యీ నెంబరున దావా వేయబడివున్నది. నోటీసు నిమిత్తం 13-2-56 తేదికి వాయిదా వేయబడివున్నది. గనుక ఇందు విషయమై ప్రతివాదికిగల ఆక్షేపణలు ఆరోజు పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలయును.

—యస్. వి. రమణారెడ్డి—వాదిఅడ్వకేటు.

### కడప డి॥ ము॥ కోర్టులో

స్మాలుకాజు నె 897/1955 రు.

సి. తిరునావుకరుసు —వాది.
డి. సూర్యరావు ... —ప్రతివాది.

పై నెంబరు దావాను వాది ప్రతివాదిపైన రూ. 108-2-0 లకు దాఖలు చేసి వున్నాడు. ప్రతివాదికేమైన ఆక్షేపణలున్న యెడల 17-2-56 తేదిన పై కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలయును.

—కె. కృష్ణమూర్తిరావు. వాదివకీలు.

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

అసలు నె 527/1955 రు.

చేబేటి కొండయ్య ... —వాది.
చంద్రా గురవయ్య తండ్రి గురవయ్య తిమ్మానాయుని పేట. (ఉదయగిరి తా॥)—ప్రతివాది.

యీ నెంబరున వాది నీ మీద ప్రాంశరీనోటును బట్టి దావా దాఖలు చేసినందుకు నీకు నోటీసుకుగాను 11-2-1956 తేదికి వాయిదా వేసినారు. గనుక నీకు ఆక్షేపణలున్న ఆరోజు ప్రిన్సిపల్ కోర్టులో తెలుపుకోవలెను.

—మల్లవరపు శీతాపతిరావు, వాదిఅడ్వకేటు.

### నెల్లూరు మునసబ్ కోర్టులో

S. C. 752 of 53. E. P. 465 of 55.

నగరకంటి రంగనాయకులు వగైరా —వాద్లు.
మట్టిపాటి యానాదయ్య —ప్రతివాది.

యీ నెంబరున ప్రతివాది తా॥ నెల్లూరు టవున్ పవాలుపేట కొత్తపేటవీధిలోని నె 2 వార్డు, డోర్ నె 129 రు మిద్దియిల్లు 8 అంకణములు కాలీస్థలం షుమారు 20 అంకణములు గల ఇంటిని నెల్లూరు జిల్లాకోర్టువద్ద 30-1-56 తేదిన బహిరంగముగా. యాలం వేయబడును. పర్యాయపాట రూ. 4000/- లు.

—యస్. శివరామయ్య—వాది అడ్వకేటు.


కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాత నివారణడిపో

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, రుద్రవాతం, చప్పు, తిమ్మెర్లు నాల్గవారాలలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్ మార్కు గల ఔషధము మాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు — యింతకుమించినది ప్రపంచంలో లేదు.

ఒకవారమునకు ఔషధము రూ. 7-0-0 లు. ప్యాకింగ్ పోస్టేజి వేరు.

'ఆయుర్వేద కేసరి' — 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య, పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు. 222, కాకర్లవారివీధి - నెల్లూరు



పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు - 4. ఫోను నె 71354 రు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందుల షాపులలోను దొరకును







## పరిచయం ★ ★ ★

# జానపద హాస్యనటుడు నల్ల రామమూర్తి

తూర్పుగోదావరిజిల్లా "పాశ్యమర్రు" గ్రామంలో పుట్టిన కోటిపల్లి రామమూర్తి—పెరిగి పెద్దవాడై ప్రేక్షకులకి అతిసన్నిహితుడై నల్లరామమూర్తిగా పేరు గడించుకున్నాడు. తల్లిలేని పదేళ్ల కుర్రాడుగా కాకినాడ "యంగ్ మెన్స్ హ్యాపీక్లబ్" లో ఆర్టిస్టుగా తయారై — అక్కడే నాల్గెండర్ని ఆశ్చర్య చకితుల్ని చేశాడు. ఒక పుష్కర కాలం అక్కడే ఉండి అనేక నాటకాల్లో ప్రధాన పాత్రల్ని పోషిస్తూ వచ్చాడు. ప్రధాన పాత్ర లంటే ఇంతచిన్న వయస్సులో ఎలా వేశాడా అన్న అనుమానం కలగడం సహజం. పిల్లలందరూ కలిసినటించే నాటకాలవి. యముడు, ఉత్తర కుమారుడు, మేఘనాథుడు, ఘటోత్కచుడు, రంగూన్ రౌడి, మొదలైన ప్రముఖ పాత్రల్ని ఆనాడే, అంతచిన్న వయస్సులో నిర్వహించిన రామమూర్తి సహజ కళా ధురీణుడు.

కోపల్లె వెంకటహనుమంతరావు గారు రచించిన "ఓల్డ్ డాటర్" నాటకంలో ఈనాటి దర్శకుడు బి. ఏ. సుబ్బారావు వెంకటరెడ్డి పాత్రనీ, అప్పలమ్మ గా రామమూర్తి నటించడం చాలా చక్కని "జోం" అయి అందరి మన్ననల్నీ, ప్రశంసల్నీ అందుకొంది. ఆనాటినుంచీ ఓ. ఏ. యస్ కి రామమూర్తి అంటే అమిత వాత్సల్యం. బి. ఏ. యస్. కారణంగానే కోటిపల్లి రామమూర్తి చలనచిత్ర జీవితం ప్రారంభం అయింది. రామమూర్తి నటించిన తొలిచిత్రం గొల్లభామ. అది జముకుల వేషం. "వద్దు వద్దంటే గుర్రాన్ని పట్టుకొని చెట్టూకి గట్టేను" అన్న జకలవుల పాటనీ, దాన్ని పాడుతూ నటించిన రామమూర్తినీ — మీరు మరిచిపోయి ఉండరనుకుంటాను. ఆ తర్వాత "టప్పాం" పాత్రనిచ్చి [ పల్లెటూరిపిల్ల ] ప్రోత్సహించాడు బి. ఏ. యస్. ఆ పాత్రతో నల్లరామమూర్తి ఫిలిం మార్కెట్ లో ఒక "మేగ్నెట్" అయిపోయాడు. ఆ తర్వాత పాతిక చిత్రాలకుపైన రామమూర్తి బుక్ అయి హాస్యాన్ని అందిస్తూవచ్చాడు. ఇన్ని చిత్రాల్లో నటించినా — పల్లెటూరిపిల్లలోని "టప్పాం" పాత్రే తనకి నచ్చినపాత్ర అని రామమూర్తి ఇప్పటికీ అంటున్నాడు.

నల్లరామమూర్తి చిత్రరంగానికి ఎంతపరిచితుడో నాటకరంగానికి అంతకంటె ఎక్కువ పరిచయుడు. పదేళ్ల కుర్రాడి దగ్గరనుంచి 41 ఏళ్లు వచ్చిన ఈనాటివరకూ రంగస్థలాన్ని అంటిపెట్టుకొనే ఉన్నాడు నల్ల రామమూర్తి. అందువల్లే ఆంధ్రదేశంలో ఆబాలగోపాలమూ నల్లరామమూర్తిఅంటే ఎంతో ఆదరాన్ని కనపరుస్తారు.

చింతామణి నాటకంలో "శ్రీహరి" వేశ్యమాత. ఎందరో స్త్రీలు ఈపాత్రని వేశారు. అయితే రామమూర్తి పోషణలో ఒక ప్రత్యేకత ఉంది. ప్రేక్షకులకి వేశ్యమాతగా రామమూర్తి "తక్కువ, తళుక్కుమనుటు, తారుచు" ఎన్నోరీతులు చూపిస్తాడు. పంఖా పట్టే సన్నివేశంలో, పద్యాన్ని విరిచి పదపద ములలో, వెయ్యిపూపదములో ఏదో కొత్తదనమూ ఆకర్షణా కనిపిస్తాయి ప్రేక్షకులకి. వేశ్యమాతగా అతడు నటిస్తూ "భక్తశే"చాలు నవ్వుతారు ప్రేక్షకులు. చింతామణి పాత్ర కంటె శ్రీహరిపాత్రే మెప్పని అనుకొంటూం దంటే రామమూర్తి నేర్పుని ఊహించండి. "శ్రవణానందం" లాంటి పద్యాల్ని చదువు తాడతను "వన్స్ మోర్"ల మోత! నెల్లూరు జిల్లాకి నల్లరామమూర్తి "శ్రీహరి" గాగా పరిచయం అయింది.

చాకలి తిప్పడుగా రామమూర్తి హాస్యం చాలామంది చూచేవుంటారు. తిప్పడు గా పాడేపాటలూ, పద్యాలు, హాస్యమూ అంతా నల్లరామమూర్తి సృష్టి. ఆసృష్టి "బాలనాగమ్మ" నాటకానికే కొత్తవెలుగు.

చెప్పడం మరచిపోయాను. రామమూర్తి ఎంత చక్కని హాస్యనటుడో అంత తెలివైన

### 'మల్హార్'

హాస్యరచయిత కూడా. నల్లరామమూర్తిలో ఉన్నవిశేషం ఒక్కటే. అది ఏ ఇతరహాస్య నటుల్లోనూ లేదు. జానపద పాత్రలద్వారా, జానపద సాహిత్యంద్వారా - ప్రేక్షకులకి రసానుభూతిని అందించడమె ఆ విశేషం. చెంచునాటకంలో శ్రీ నరసింహస్వామిగా ఆరంభంలో చక్కనిహాంగు చేస్తారు. ఆది లక్ష్మి, చెంచులక్ష్మి - ఈ ఇద్దరిభార్యల మధ్యా నరసింహస్వామి శృంగార కథనాన్ని - రసవత్తరమైన భాషలో రచించినది నల్లరామమూర్తి. ఎవరో ప్రాచీనులు వ్రాసిన చెంచునాట కాన్ని రామమూర్తి ఆడుతున్నాడనుకోవడం పొరపాటు. తేలికఅయినభాష, సరళమైన హాస్యము, జానపద సంగీతసరళిఉన్న చెంచు నాటక ప్రదర్శనంచూచి పరవశులు కాకుండా ఉండలేరెవర్లా.

నర: "గరుడ గిరి నాయకుడు నేను కమలకాంతి తెలుసుకోవమ్మ! అగ మెల్ల దేవుడంద్రు! నను దేవుడంద్రూ నాపేరుచెప్పెద నను నరసింహుడండ్రూ! చలమేల కేసుదు కలికిరో నిను జాసి పుడియు నిల్వగలేను కవుగలింపగరావె! నను దేవుడంద్రు నాపేరుచెప్పెద నరసింహుడూను."

చెంచు: అటులయిన ఓనరసింహా

నర: "ఏమే భామా! లలనా! తలనా! తధిగిణతోం"

ఇది చెంచునాటకంలోని ఒకింత భాగం. ఈ చిత్రణ ఎంత రసవత్తరంగా ఉందో గమనించండి.

తూర్పు సావిత్రి, సీతా వనవాసం, జముకుల కథ మొదలైనవెన్నో రామమూర్తి హాస్య రచనా వ్యాసంగంలో రూపు దిద్దుకొని సామాన్య ప్రేక్షకుల్ని మెప్పిస్తూ ఉన్నాయి. నల్లరామమూర్తి వ్రాసిన — గరోపాఖ్యానం చెక్క భజన వినవలసిందే. అతను వ్రాసిన పాటల్లో — "మనదేశమే మిఠాయి", "ఏ ఎండ కా గొడుగు", "చిటపట చినుకులు" మొదలైనవి వినవలసినవే. "చిటపట చినుకులు" అన్న రచన దేశంలో విశేషంగా ఆదరించబడింది.

నటుడూ, రచయితా, జానపద హాస్యపు పట్టుగొమ్మ అయిన రామమూర్తి నిజానికి నల్లరామమూర్తే. పొట్టిగా, బహు చలాకీగా ఉండే ఈ రచయిత "చిన్నపూస మనసు" వాడు.

"నాపాటా, మాటా, ఆటా, వింటూ, కంటూ ప్రేక్షకులు ఒక గంటైనా కష్టాలు మరచిపోగలిగి సుఖంగా నవ్వితే — నాకదే పదివేలు" అంటూన్న రామమూర్తిని అభినందిస్తూ అతని భవిష్యత్తుని ఆకాంక్షిస్తాం.

# మానవతావాది శరత్

[2వ పేజీ తరువాయి]

అతడు శోభించును. కిమ్మీరప్రభుగు వంటి వాడు బురదలో పడినా అతనికి బురద అంటదు. అపలతను పంకిలము కానివ్వదు. శరత్ పాత్రల్లో దేవదాసు, సతీష్, శ్రీకాంతులే ఇందుకు నిదర్శనము. అంతశ్శుద్ధి లేనివారికే పంకిలమంటేది. సంఘము దోష రహితము కానంతవరకు మనోశారీరక స్వాతంత్య్రముల ఏకీకరణ మసాధ్యము.

సంఘము శారీరక పవిత్రతనే గుణమంటుంది. కాని ఇదిశీలమునకు అధికమైన స్థూలరూపము. శారీరక గుణదోషాలను, వైద్యుడు కనుగొన గలడు. కళాకారుడు అంతకంటే పైమెట్టుకు అరుదెంచి మానసిక చరిత్రను చూడగలడు. ఈ చూపులో ప్రకృతి కవి, భూగోళపు మాష్టరు భిన్నులైనట్లు, కవి, వైద్యుడుగూడా భిన్నులు. చరిత్రఅనే మాటను శరత్ బాబు మనోనిర్మాణదృష్టితో చూచాడు. ఈ దృక్పథంతో గృహదేవతలలో పద్భ్రష్టిని, యువతులలో తౌర్ధల్యాన్ని, సాంఘిక దురాచారులలో మద్భుద్దిని చూపెట్టాడు.

శరత్ మానవత్వం అంతఃకరణ సంచాలితం. మానవుని పరీక్షించుటకు అంతర్దర్శనమే ఆయన ఒరిపిడిరాయి. అందువల్ల బాహ్యదర్శనం నిష్ప్రయోజనమైనది.

సంఘం మానవత్వమున్నట్లు ఆడంబరముతో సంచలిస్తుందికాని, మానవతకు మూలములగు అనురాగ త్యాగ సానుభూతులను కోల్పోయిందని ఆయన వ్యంగ్యంగా అన్నాడు.

## నూతన సాంఘిక చైతన్యం

సాంఘిక నీతినియమాలు ధనిక స్వామ్యానికి చెందినవి. ధనిక వాదం ధనాన్ని కబళించినట్లే, సంఘాన్నికూడా మింగింది. ధనంమీదనే మానవుని సహజ మూల్యం ఆధారపడినట్లయితే, సదాచార దురాచారములు ధనికులవే. ఈ ధనికవర్గం ఒకవైపున వివాహసంస్థను, మరొకవైపున వేశ్యలను సృష్టించింది. ఈ వర్గపు నీతి నియమాలను అతిక్రమించినవారు సంఘ బహిష్కృతులై చరిత్రహీనులనబడిరి. న్యాయంగా వారు చరిత్రహీనులుకారు, సచ్చరిత్రులు. ఆ సచ్చరిత్రులు ఈ నీతికి బలిఅగుచున్నారు.

స్త్రీ అబల. సృష్టికి ఆమె నిస్సహాయ సాధన మార్గము. వివాహితైనా, అవివాహితైనా, కన్నీటి ధారలచే ఆమె విధవవలె క్రుంగిపోవలసినదే. అందుచే చైతన్యముగల యువకులు ఈ బర్బర సంఘంపై తిరుగుబాటు చేస్తున్నారు. శరత్ విప్లవపాత్రల్లోని కవుల ఈ శ్రేణికి చెందినదే.

సంఘం సంప్రదాయబుద్ధితో సదాచార దురాచారములను ఏర్పాటుచేసింది. శరత్ బాబు దానికి నూతన వ్యాఖ్యచేశాడు. కవి వ్యాకరణ సంబంధమైన కఠిననియమములను అతిక్రమించినట్లు, శరత్ సాంఘిక జడనియమాలను ఉల్లంఘించి మానవుని బంధవిముక్తుణ్ణి చేసెను.

శరత్సాహిత్యములో రియలిజం (వాస్తవిక వాదం) బాగావచ్చింది. రియలిజమంటే సాంఘికతథ్యం; మానవ దౌర్బల్యాలను ఇష్టము వచ్చినట్లు నగ్నముగా చిత్రించుటకాదు.

రియలిజంపేర సాహిత్యాన్ని పాడుచేస్తున్నట్లు శరత్ బాబుపై ఆక్షేపణలు అధికంగా వచ్చినవి. ఈ సందర్భంలో రవీంద్రునకు ఆయనకు వాదోపవాదములుకూడా జరిగినవి. వాస్తవిక వాదప్రచారంలో శరత్ దోషమేమిటి? ఆయన సాంఘిక విషపానముచేయుటకు దేవదామును ఇచ్చినట్లే, ఆ శివుడే (శరత్ బాబు) మానసిక జగత్తులో పార్వతిని పొందుటకు సాధన కల్పించెను. ఈ విధంగానే సతీశుని సాధనలో సావిత్రి, శ్రీకాంతుని సాధనలో రాజ్యలక్ష్మి, ఇంద్రనాథుని సాధనలో అన్నదాదివున్నారు. ఈ విప్లవ పాత్రల్లో సాంఘిక అరాచకపు తిరుగుబాటులున్నా, వారు అంతరంగిక నియమబద్ధులే — సాధకులే. ఈ అంతర్బాహ్య వ్యక్తిత్వానికి శివత్వం కావలసినదని శరత్ బాబు భావించాడు. శివత్వంలేనివారు సాహిత్యంలో రియలిజంపేర విషప్రచారము చేస్తున్నారు. విషపానమొనర్చుటను అందరూ శివులుకాలేరు. అట్లాగే రియలిజమును అందరూ శరత్ లుకాలేరు. విషపానమొనర్చినప్పటికీ శరత్ ఫణిధరుడుకాడు, మణిధరుడు, జ్యోతిర్ధరుడు—

శేషప్రశ్నలో ప్రాచీన నైతికాస్థలన్నింటిని ఖండించినట్లే, ఆర్థిక పరిస్థితులన్నిటిని సామ్యవాదివలె ఆయన ఖండించగలడు. కాని ఆయన మహాత్మునివంటి నైతికవాదికాడు. రవీంద్రునివలె సౌందర్యోపాసకుడు కాడు. మార్క్సువంటి ఆర్థిక సూత్రకారుడు కాడు. ఆయన సాంఘిక సామ్యవాది. సాంఘికంగా స్త్రీలకుజరిగే అన్యాయాలను నివారించుటయే ఆయన ధ్యేయం. ఆయనలో విప్లవతత్వమధికం. ఆ విప్లవం శివత్వంకోరకు. (లోక కళ్యాణం కొరకు)

మానసిక దాస్య విమోచనకొరకు ఆయన అవిరళకృషి ఒనర్చెను.

శరత్ ను గురించి ఒక్కమాటలో చెప్పవలసివస్తే ఆయన మానవతావాది. ఈ మానవవాదం శేషప్రశ్నలో పూర్తిగావ్యక్తమైనది. ఇంతకు పూర్వం ఆయన మానవవాదం శ్రద్ధాన్వితసూక్ష్మపార్శ్వముచే ఆవేష్టితమైవుండెను. శేషప్రశ్నయందీమునుగు తొలగింపబడినది. ఇందులో శరత్ శాశ్వత జీవన దార్శనికుడయ్యెను.

సమస్యలన్నిటిలోను స్త్రీ సమస్య ముఖ్యమైనది. పురుషుడీసమస్యను సాంఘిక దృక్పథంతోగాక, స్వార్థదృష్టితో చూచెను. సంఘమంటే స్త్రీపురుషులు కాని కేవలం పురుషులు మాత్రమేకాదు. కామినీ కాంచనములు విడిచినగాని, మోక్షమురాదన్నారు. అనగా స్త్రీకిమోక్షము అవసరము లేదన్నమాట. అతనిదృష్టిలో స్త్రీ ఒక భోగవస్తువు. ఆమెను కాంచనముతోపాటు ఒక ఖనిజముగా భావించాడు. ధనాన్ని ఖజానాలో వుంచినట్లే, స్త్రీని అంతఃపురములో బంధించాడు.

స్త్రీ పురుషులు సరిసారులేకాదు. తమ అంతఃకరణముల మానవులు. ఈ సంబంధం మానవ మానవి. వారి వ్యక్తిత్వములోనే సాంఘిక కళ్యాణముగలదు.

స్త్రీ పురుష సాయుజ్యములోనే జీవన పూర్ణ సంస్కృతివున్నది. శివుడు కేవలం పురుషుడుకాడు. అర్ధనారీశ్వరుడు. లోక సంగ్రహార్థమై పురుషునిపౌరుషం, స్త్రీ ఔదార్యముల కలయికయే అర్ధనారీశ్వరత్వం. ఔదార్యంలేని మానవుడు జడుడు. స్త్రీయే స్వీయ వ్యక్తిత్వమువలన దానిని సజీవమొనర్చును. పర్వత నిర్ఝరి శివునిపార్వతి. నేటి సర్వ సమస్యలకు మూలమైన స్త్రీ సమస్య ప్రచ్ఛన్నముగావున్నది. ఈ సమస్య ఒక విధంగా పశుత్వానికి వ్యతిరేకంగా, మానవతకు సంకేతం. స్త్రీ చైతన్యరహితగనుక పురుషజాతి కేవలం, ఇంద్రియసత్యతా జాతైనది. అందుచేత పురుషుడు పశువయ్యాడు. స్త్రీని ధాతురూపమున పెట్టిఆ తడు మానవుడుకాలేక పోతూండు. పాశవిక అహంకారమే పురుషత్వమైనది. ఈ అహంకారమే ఆమెను జడసంపత్తిగా భావించుటకులు చేసినది. అతడు సాంఘిక ప్రాణిగాగాక, అడవిమృగమైపోయాడు. తాను మినహా అందరూ భక్ష్యపశువులుగా భావించాడు. పురుషుని భక్ష్యనీతివల్లనే అతని వతిహాసిక సభ్యత భోగ ప్రధానమైనది. స్త్రీ ఉద్ధరణవల్లనే అతనికి స్వీయ అహంకార తీవ్రత తెలియగలదు.

శరత్సాహిత్యమంతా పరామర్శించిన ఒక విమర్శకునకు దానిలో ఏడుటన్నుల పాద ధూళి, పదిటన్నుల కన్నీరుమాత్రమే కనపడినది.

మరొక మహానుభావునకు ఇది ప్రయోజన రహితముగా గోచరించినది. ఇంకొకరికి ఇందులో అవినీతి ప్రచారము, అస్వాభావికత, సంఘ విద్రోహుల నిరాశావాదముకన్పడినది.

మన వివాహసంస్థలోని లోపాలు, బాల వితంతువుల కష్టనష్టాలు, ఈడూజోడూలేని భార్యాభర్తల సంసారకష్టాలు, భగ్నజీవుల చరిత్ర, శరత్ చిత్రించాడని ఆచేతులు సాధారణంగా భావిస్తారు.

కాని వీటి వెనుకనున్న విశాల మానవత్వమును, విశ్వజనీనతను, గ్రహించ గలిగినవారు అల్పసంఖ్యాకులే. ఈ అద్భుతగుణమే లేనిచో ఆతని జనాకర్షణ జరుగదు.

అంతర్దృష్టితో మానవ చరిత్రను రచించిన మహానుభావుడు శరచ్చంద్రుడు. వంగీయ అంతర్లోకపు ఋషి.

ఆయన ఛందోబద్ధమైన కవిత్వం చెప్పకపోయినా, ఆయన గొప్పకవి. మానవ నిగూఢ గోపనవేదనను వెల్లడించిన మహాకవి.

సంఘశోషిత జీవితగాథలను, కన్నీరు మున్నీరగునట్లు వర్ణించిన వర్ణచిత్రకారుడు.

అవమానితుల వేదనలను, హాహాకారాలను, అశ్రువులను, పాషాణాలు సహితము ద్రవీభూతమగునట్లు చిత్రించిన కరుణాకాతర కథకుడు.

ఆర్తుల ఆక్రందనానికి అక్షరరూపమిచ్చిన అమర కళాకారుడు.

మూకవ్యథావేదనను మధుర సాహిత్యంగా సృష్టించిన మధురమూర్తి.

అసంబద్ధవిధి నిషేధాలతో బాధపడుతున్న మానవజీవితాన్ని అపూర్వ సానుభూతితో హృదయ సన్నిహితమొనర్చిన దయాసాగరుడు.

మానవచరిత్ర ద్రష్ట. జీవితాన్ని యథాతథంగా చిత్రించిన చిత్రకారుడు. జీవితహాలాహలమునుండి అమృతపు సోనలుసరిపించిన అపర భవభూతి.

ఆయన హృదయ వినిర్గత మగుటచేతనే ఆయన రచనలు సర్వజన సమాదరణములైనవి. ఆ కరుణా హృదయుని అంతరంగిక స్వరాలాపనే మనలను ముగ్ధులను చేస్తుంది. ఆయనకంటే అధికనిపుణ రచయితలున్నారు. కాని ఈఆత్మీయతను అన్యత్రాగాంచం. ఆయన రచనలన్నిటా ఆయనఆస్తిత్వం గర్భితమైయున్నది.

కేవలం బాహ్యసంఘటనలను మాత్రమే పురస్కరించుకొని, అందరి హృదయస్వరూపాలను నిర్ణయించరాదనేదే ఆయన వేదాంతం.

పాతివ్రత్యం సాంఘిక ఆచారముకాదు. నిష్ట స్త్రీధర్మం. ఆ నిష్ఠయున్నచో వివాహము లేకపోయినా సాంఘికపతివ్రతకు భంగంరాదని ఆయన ఆశయము.

మానవుడు అల్పుడుకాడు. అవకాశముంటే అధికుడుకాగలడని ఆయన సందేశం.

దేహముకంటే ప్రేమ, సంఘముకంటేవ్యక్తికల్యాణము అధికమని ఆయన చాటాడు.

మంచిచెడ్డలు ప్రతివానిలోనూ ఉండునని, చెడును త్యజించి, మంచిని స్వీకరించ వలసిందని అది మానవుని మానవత్వమునుంచి వైదొలగించునని, మానవత్వమునకు తీసుకొని పోగలదని ఆయన ఉద్ఘోషించినాడు.

జాత్యహంకారాన్ని నాశనంచేసి, సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని, కారుణ్యమూర్తిన్ని, ప్రేమబంధనాన్ని, సోదర మానవులకు స్వీయ రచనలద్వారా ప్రబోధించిన మహాప్రవక్త శరచ్చంద్రుడు.

మానవతకు పట్టాభిషేకం కట్టడమే ఆయన పరమావధి.

ప్రేమ, మానవత అవసానమని, అక్షరరూపముగా మారిపోయిన అక్షరశిల్పి.

ఆయన సాహిత్యమంతా మానవకళ్యాణానికై చేసిన అనవద్య ప్రచార అపూర్వ ఇతిహాసము.

---


## మంచి జాతులకోళ్లు

వైగహారన్సు, బ్లాక్ మైనార్కా, వెట్టికొంగల అవస్త్రలోర్ప్సు (నల్లకొంగలు), ప్లిమత్ రాక్సు (పుష్పలకొంగలు) మొదలైనజాతులకోడిగ్రుడ్లు. పిల్లలు వెలలకు లభించును.

Ch. హనుమంతరావు.

పశువాసుకోటలు — నెల్లూరు.

నమస్తే
నేత్ర శిరోరోగములకు

## భృంగామలక తైలం

పక్షవాతము - రక్తవాతము
కీళ్ళనొప్పులు మున్నగు
వాతవ్యాధులకు

## క్షీరబల

రక్తపోటు - నిద్రాభంగం
శిరోభ్రమ - మనోదౌర్బల్యములకు

## మహాత్రిఫలాది తైలం


డాక్టర్
సి. రామయ్యంగారు
కల్పాశ్రమము,
నెల్లూరు.

## బొల్లి

మేహపార, సైత్యవ్యాకులం.
130 పేజీలుగల నూతన గ్రంథము ఉచితం.
టి. వి. రెడ్డి & కో., (రిజిష్టర్డు)
గోపాలపురం (Z. R.) తూర్పుగోదావరిజిల్లా.

20 సం॥ లుగా ప్రఖ్యాతి చెందిన
డాక్టర్. డి. అప్పారావుగారి

## టాన్సినాల్




33,000 లకు పైగా టాన్సిల్సు (గొంతు కండల) ను ఆపరేషను లేకయే శాశ్వతముగా నయిచేసెను.
40 దినములకు రు. 9
20 „ రు. 5
పోస్టుఖర్చు వేరు.
అన్ని మందులషాపుల్లో దొరకును.
టాన్సినాల్ లేబరేటరీ
53, గోవిందప్పనాయక వీధి — మద్రాసు-1

## శ్రీ వనదేవి మూలికాఫార్మసీ

చీమకుర్తిపోస్టు — ఒంగోలు తా॥
అజీర్ణభేదిని:- పిల్లల పెద్దల రోగములు రూపుమాపి - ఆకలి, బలమును, పుష్టి-తుష్టి కలుగచేయును
మకాం: ప్రతినెల 1, 2 తేదీలు నెల్లూరు, 5, 6 తేదీలు మద్రాసు,
వారిమయపులకు - మరేదియైన గ్యారంటీ

# నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీ పతనావస్థ!

## అపకారవాద, పెత్తందారీనాయకత్వం-విశ్వాసంలేని సభ్యులు

### సభ్యులులేని రైతు సంఘం-సర్వేరాళ్లుపీకించే కూలి సంఘం!-పార్టీ సభ్యత్వంలో అవినీతి-బూర్జువాలుగా తయారైన పార్టీ శాసనసభ్యులు-ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన పంచాయితీ అధ్యక్షునికి మద్దత్తు-పార్టీలెక్షలకుంభకోణం-వద్దన్న చోట్లగూడా అభ్యర్థులు

### — సోమశిలకు తీరని ద్రోహం —

**గంగా రమణయ్యగారు పార్టీసభ్యులముందు పెట్టిన నివేదికలోని ముఖ్యాంశాలు**

నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుపార్టీలో చాల కాలంగా విభేదాలు పొడసూపి, ముఠాలు ఏర్పడి, అంతరంగికంగా రచ్చలుజరిగి, కడకు గంగా రమణయ్యగారు పార్టీకి రాజీనామా యివ్వవలసిన పరిస్థితులు ఏర్పడినవిషయం పాఠకులకు తెలుసు. రమణయ్య రాజీనామా యిచ్చి, జిల్లా నాయకత్వం చేస్తున్న పొరపాట్లను, అన్యాయాలనుగూర్చి 'నెల్లూరు జిల్లా కమ్యూనిస్టుకమిటి సెక్రటేరియట్ సభ్యులు చేస్తున్న పొరపాట్లు, జరిగే నష్టాలు' అను శీర్షికతో ఒక నివేదికను పార్టీసభ్యులకు పంపినట్లు తెలుస్తున్నది. ఆ నివేదిక నెల్లూరుజిల్లాకు సంబంధించినదే అయినా, కమ్యూనిస్టు పార్టీలోని నిరంకుశత్వము, అధికారకాంక్ష, అవినీతి... అన్నీ తెలుసుకొనుటకు యిదిఎంతో వుపకరిస్తుంది.

"నాయీ రిపోర్టు జిల్లా పార్టీ కాన్ఫరెన్సులో ప్రవేశ పెట్టాను. జిల్లా పార్టీనాయకులు చర్చించడానికి వీలులేదంటూ నెట్టివేశారు. పార్టీ సభ్యుల కందించండి, వారి మెజారిటీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తానని చెప్పాను. అట్లా వీలు కాదన్నారు....జిల్లాకమిటీలో వచ్చిన భిన్నాభిప్రాయాలు జిల్లాలోని కార్యకర్తలకు తెలుపడానికి వీలులేదని ఎందుకంటున్నారో నాకర్థం గావడంలేదు...." దీనినిబట్టి కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం సభ్యుల విమర్శలను ఎదుర్కోడానికి ఎంత భయపడుతున్నదో వూహించుకోవచ్చు. నాయకత్వం లోప రహితమైనపుడు యీ భయ మెందుకు?

## జిల్లాలో పార్టీ స్థితి

జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ అంటే పార్టీ సభ్యులకే ఎంత నిరుత్సాహంగా వున్నదో రమణయ్య నివేదికలోని యీ క్రింది వాక్యాలు పరిశీలిస్తే తెలుస్తుంది.

"1953 సంవత్సరం నాటికి నెల్లూరు జిల్లాలో పార్టీ సభ్యులు, క్యాండిడేట్లు కలసి 787 మంది వుండగా, నేటికి 1378 మందికి పెరిగినట్లు అంకెలు చూపబడుతున్నాయి. వారిలో 41 మంది తమ పూర్తికాలాన్ని ఉపయోగించి పార్టీ ప్రజాసంఘాల్లో పనిచేయు హోల్ టైము ఆర్గనైజర్లు వుండగా, నేడు 20 మంది తోపుకే దిగబడి పోయ్యారు. గతంలో పార్టీ సభ్యుల్లో 100 కి 90 మంది వరకు కమ్యూనిస్టుపార్టీ, దాని కార్యక్రమం పట్ల ఆత్మవిశ్వాసం, వుత్సాహము చూపు వారుండగా, యిప్పుడు నాయకుల మొదలు సాధారణ సభ్యుల వరకు నిరుత్సాహము, నిస్పృహతో ఎవరి వునికిని వారు చూచుకోవాలనే వ్యక్తిగత ఆలోచన సర్వత్రా కనుపిస్తూవుంది."

## సభ్యత్వంలో అవినీతి

అవినీతి కరంగా పెరుగుతున్న పార్టీ సభ్యత్వానికి రమణయ్య యిలా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చుతున్నాడు.

"1955 ఆగస్టు (జిల్లాప్లీనం) వరకూ 38 మంది పార్టీసభ్యులు, క్యాండిడేటు సభ్యులతో వున్న గూడూరుతాలూకా యీ నాల్గు నెలల్లోనే 100 కి పెరిగిపోయిందంటే, 42 మంది పార్టీసభ్యులు, క్యాండిడేటు సభ్యులు వున్న నెల్లూరు తాలూకా కాన్ఫరెన్సుముందు తాలూకా కమిటి సభ్యులందరికీగూడా తెలియకుండానే 289 మందికి చేరుకొనిందంటే, యీ సభ్యత్వ పెరుగుదలకు, పార్టీ బలహీనబడి పెరుగుదలకు సామ్యం ఎట్లా చేసుకొని క్రింగాలో యోచించమని విన్నవిస్తున్నాను"

## రైతుసంఘం దుస్థితి

"నాడు 10 వేలనుండి 14వేలవరకూ జిల్లా రైతుసంఘంలో సభ్యులుగావుండగా, నేడు ఒక్కరూలేరని చెప్పవలసి వుంటుంది...... 1953 సం||లో తురిమెర్లలో జరిగిన జిల్లా రైతుసంఘ సమావేశానికి 300 మందికిపైగా ప్రతినిధులురాగా, 1954 సం|| ఉలవపాడులో జరిగిన సమావేశానికి 50 మందికి లోపుగానే వచ్చారు. యీ సంవత్సరం ఆ పలు సమావేశమే జరుగలేదు" — కమ్యూనిస్టు రైతుసంఘబలాన్ని పైమాటలునగ్నంగా బయట పెడుతున్నాయి.

ఇక విధానాల్లో యీ సంఘాన్ని కమ్యూనిస్టుపార్టీ ఎలా నాశింపచేసిందో రమణయ్య యీ క్రింది అభిప్రాయం గమనిస్తే తెలుస్తుంది.

"రైతుసంఘము కమ్యూనిస్టుపార్టీ ఆర్థిక సంఘముకాదు. రైతుల రక్షణకోసం పని చేయు సంఘముమాత్రమే. కమ్యూనిస్టుపార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయటంకాదు రైతుసంఘముపని; ఆర్థిక రైతుల ప్రయోజనాల కొరకు కృషిచేయుటకే రైతుసంఘం. ఈ సూత్రాలు మాటల్లో అందరం అంగీకరించినా ఆచరణలో ఎంతవరకు అమలు జరుపుతున్నామనేదే ప్రశ్న" రైతుసంఘం స్వతంత్రంగా పనిచేయుటంలేదని, కమ్యూనిస్టుపార్టీ బానిస సంఘంగామాత్రమే అది వున్నదని పై మాటలు రుజువుచేస్తున్నాయి.

## సోమశిలకు ద్రోహం

ఇక సోమశిల విషయంలో పార్టీ ఎంత ద్రోహంచేసిందో రమణయ్య మాటల్లో చూడండి.

"...సోమశిల కావాలనేకోర్కె ప్రజాభిప్రాయాన్ని గాని, కార్యకర్తల వుద్దేశ్యాలు గాని, జిల్లా సెక్రటేరియట్ లో తరుచువచ్చే చర్చనుగాని లెక్క చేయక, సోమశిలప్రాజెక్టు అవసరమేలేదు, నందికొండే జిల్లానంతా సస్యశ్యామలం చేస్తుందని కొంతకాలము, సోమశిలను కోరితే నందికొండకు తూట్లుపడుతాయని మరికొంతకాలమూ చెప్తూ-తీరని చర్చల తరువాత సోమశిలకొరకు ఆందోళన చేయవచ్చుగాని, జిల్లాఅంతా ఆందోళన చేయకూడదని, రాపూరు-వెంకటగిరి-గూడూరు డివిజనుల్లో అచ్చటగూడా ప్రధానసమస్యగా కాకుండా కోరుతూ వుండాలని నిర్ణయం చేయడం జరిగింది."

"సోమశిల ఒక ప్రధానసమస్యగా వుండే ఆత్మకూరు, రాపూరు తదితర తాలూకాల్లోగూడా సోమశిలను వ్యతిరేకిస్తూ నందికొండను బలపరుస్తూ పనిచెయ్యాలని కొంతకాలం, సోమశిల కొరకు ఎవ్వరైనా ఆందోళనచేస్తూ వుంటే వ్యతిరేకించవద్దుగాని సపోర్టు గూడా చేయవద్దని మరికొంతకాలము నిర్ణయించడం, 19·3 సంవత్సరంలో జరిగిన జిల్లా రైతుమహాసభలో సోమశిల తీర్మానము సభ ముందుకురాగా మాండేటు పేరుతో సోమశిల తీర్మానాన్ని ఓడించడం...యిలాంటి తప్పుమార్గాలు రైతుసంఘములో అనుసరిస్తున్నందువల్ల నేడు జిల్లాలో రైతుసంఘమంటే గుర్తింపే లేకుండా పోయింది. రోజు రోజుకూ అంతర్ధానం అవుతూంది"

## ఇక కూలీ సంఘం

"ముందుకాలంలో 5 వేల నుండి 10 వేల వరకూ జిల్లా వ్యవసాయ కూలీసంఘంలో సభ్యులు వుండగా, నేడు 600 మంది మాత్రమే వున్నట్లు, అదియ్యకూడా యింకా ఆఫీసుకు చేరనట్లు ఆ సంఘ నాయకులిచ్చే రిపోర్టును బట్టి తెలుస్తుంది."—యిదీ దీని పరిస్థితి.

ఇక యీ కూలీ సంఘ విధానాలు ఎంతో సంఘ వినాశకరంగా వుండేవి గమనించండి-

"...రైతుకూలీ ఐక్యతకు ప్రచారము చేయుట అటుంచి, రైతుల వ్యతిరేక సంఘంగానే పనిచేస్తూంది. జిల్లా వ్యవసాయకూలీ సంఘానికి సాన్నిహిత్యం వహించి నడిపే కామ్రేడ్ షేక్ కాశీమాగారు ఎర్లాయపాలెంలో రైతు కూలీల మధ్య వచ్చియున్న తగాయిదాల విషయంలో వీరి పాత్రను ఒక గ్రామంలో సర్వేరాళ్లను పీకివేయించిన ఘటనను అర్థంచేసుకుంటే, జిల్లాకూలీ సంఘం ఎట్లా నడుపబడుతుందో అర్థమౌతుంది."

## అవినీతి పరులకు అండ!

పంచాయితీ ఎన్నికలలో పార్టీ అనుసరించిన తప్పుడు విధానం, అవినీతి పరులైన వ్యక్తులకు పార్టీ అండ విషయంలో రమణయ్య యిలా చెబుతున్నాడు-

"...ఒక పంచాయితీబోర్డు ప్రెసిడెంటు 20 వేల రూ||లకు పైగా పంచాయితీబోర్డు డబ్బు దుర్వినియోగంచేసి,

—[illegible] 7 పేజీలో




ఓటో

దిల్‌బహార్

[రిజిస్టర్డు]

హృదయాల నాకర్షించుటలో రాణీవంటిది

* * *

మరులు గొలుపుతూ - యెక్కువ కాలం ఉండి చాల దూరానికి తావులు విరజిమ్ముతూ అనేక హృదయాలను ఆకర్షించింది. ఇందులో స్పిరిటు కలువదు.

4 అణాలు బిళ్లలు పంపిన శాంపిలు పంపబడును

ANGLO INDIAN DRUG & CHEMICAL Co.,
285, Jumma Masjid - P. O. Box 2082- BOMBAY-2.
Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies.
P. B. No. 109, VIJAYAWADA-1.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St, Nellore.